

# ఆత్మజీవన విజ్ఞానము



రూహి సంస్థానము





**1వ పుస్తకము**

# ఆత్మజీవన విజ్ఞానము

రూహి సంస్థానము

Books in the Series:

Below are the current titles in the series designed by the Ruhi Institute. The books are intended to be used as the main sequence of courses in a systematic effort to enhance the capacity of youth and adults to serve their communities. The Ruhi Institute is also developing a set of courses that branch out from the third book in the series for training Bahá'í children's class teachers, as well as another set from Book 5 for raising up animators of junior youth groups. These, too, are indicated in the list below. It should be noted that the list may undergo change as experience in the field advances, and additional titles will be added as a number of curricular elements under development reach the stage where they can be made widely available.

| | |
|---|---|
| Book 1 | *Reflections on the Life of the Spirit* |
| Book 2 | *Arising to Serve* |
| Book 3 | *Teaching Children's Classes, Grade 1* |
| | *Teaching Children's Classes, Grade 2* (branch course) |
| | *Teaching Children's Classes, Grade 3* (branch course) |
| | *Teaching Children's Classes, Grade 4* (branch course) |
| Book 4 | *The Twin Manifestations* |
| Book 5 | *Releasing the Powers of Junior Youth* |
| | *Initial Impulse: The first branch course of Book 5* |
| | *Widening Circle: The second branch course of Book 5* |
| Book 6 | *Teaching the Cause* |
| Book 7 | *Walking Together on a Path of Service* |
| Book 8 | *The Covenant of Bahá'u'lláh* |
| Book 9 | *Gaining an Historical Perspective* |
| Book 10 | *Building Vibrant Communities* |
| Book 11 | *Material Means* |
| Book 12 | (forthcoming) |
| Book 13 | *Engaging in Social Action* |
| Book 14 | (forthcoming) |

Copyright © 2014, 2022 by the Ruhi Foundation, Colombia
All rights reserved. Edition 4.1.1.PE.PV (provisional translation) published in February 2022

Originally published in Spanish as *Reflexiones sobre la vida del espíritu*
Copyright © 1987, 1995, 2008, 2020 by the Ruhi Foundation, Colombia
ISBN 978-958-59880-3-3

Permission for a limited printing of this book in Telugu has been granted by the Ruhi Institute.

Ruhi Institute
Cali, Colombia
Email: instituto@ruhi.org
Website: www.ruhi.org

# విషయ సూచిక

శిక్షకుడికి కొన్ని యోచనలు/భావనలు/సూచనలు . . . . . . . . . . . . . . . . v

బహాయి దివ్యలేఖనాలను అర్థం చేసుకోవడం . . . . . . . . . . . . . . . . . . 7

ప్రార్థన . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 15

జీవితము - మరణము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 33

# శిక్షకుడికి కొన్ని యోచనలు/భావనలు/సూచనలు

రూహి సంస్థానము సమర్పించిన ఆద్యయన తరగతుల ప్రధాన అనుక్రమములో *ఆత్మ జీవన విజ్ఞానము* అను ప్రథమ పుస్తకము. ప్రపంచమంతట ఆధ్యయనం చేయబడుచున్న ప్రదేశముల సంఖ్య అనేక సంవత్సరములుగా హెచ్చువుచున్నవి. అత్యధిక సందర్భాలలో అవధారణార్థమై ఒక శిరములో సమ్మిళితము కావచ్చు లేదా పాఠశాలలకు సెలవులలో శిబిరమునకు చేరవచ్చిన మిత్రులచేత ఈ సాధన సామాగ్రిని చదివించి చర్చించడం జరుగుచున్నది. సందర్భమేదైనా కావచ్చు. బృందములోని ఒక సభ్యుడు శిక్షకుడిగా వ్యవహరిస్తాడు. శిక్షకుడికి మరియు సహయోగులకు మధ్య సంబంధము అధ్యాపక, విధ్యార్థుల మధ్య యుండునది కాదు. ప్రతి యొక్కరు నేర్చుకో నాశించు టెరిగే (అధ్యయన) క్రమములో పూనుకొన్నవారే. కాని శిక్షకుడు అనాసక్త నిశ్చేష్టుడైన సమన్వయకర్తయూ కాదు. తగినన్ని క్రమానుగ-- పూర్తిచేసి అవి సూచించే సేవాకార్యక్రమాల్లో పాల్గొనిన అతడు/ ఆమె. అధ్యయనం చేయుచున్న విషయ ప్రయోజనమును బృందము నెరవేర్చుటలో సహకరించకల్గునట్లుండవలె. 1వ పుస్తకమునకు శిక్షకుడిగా వ్యవహరించువారు, ఎప్పటికప్పుడు ఈ ఉపోద్ఘాతములో ఇవ్వబడిన భావనలు పునఃశ్చరణ చేయుటకు తమకు ఉపయుక్తముగా వుండుట గమనించవచ్చు.

ఈ సంస్థాన తొలి పాఠ్యక్రమానికి ప్రపంచవ్యాప్తముగా వివిధ నేపథ్యముల వారు వచ్చెదరు. వారిలో కొందరు ఇదివరకే బహాయి సమాజములో సభ్యులైయుండి వారికి లభించిన దివ్యధర్మ సేవజేసే సామర్థ్యము పెంపుజేసుకో నాశించినవారు. కొందరు ఈ పాఠ్యక్రమాన్ని బహాయి ధర్మమొక మతమని తెలుసుకొనుటకు, తమ యన్వేషణకు ఆజ్యముగా గ్రహిస్తారు. మరి కొందరు బహాయి ఆదర్శాల కాకర్షితులై, ఆ సమాజపు లక్ష్యాలను, ప్రయత్నములను పరిచయంజేసుకో నాశిస్తారు. సమాజసేవకై తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోగోరి, బహాయి సమాజము చేపట్టే ఒకటో మరొకటో కార్యక్రమాల ద్వారా తరచూ అత్యధిక యువజనులు, ప్రత్యేకించి ఈ పాఠ్యప్రణాళికను తొలి మెట్టుగా భావిస్తారు.

మొదటి నుండియే, రూహి సంస్థాన ఆధ్యయన తరగతులు మానవాళి సేవా పథమును చూపునని, దాని నవలంబించి మనము మన వేగముతో నడుస్తూ, సహకరిస్తూ ఇతరుల చేత సహకరింపబడుతూ వుంటామను విషయమును సహయోగులకు స్పష్టము జేయవలెను. ఈ పథగమనము ద్వివిధ నైతిక ప్రయోజనలను సూచిస్తుంది. తన స్వీయ ఆధ్యాత్మిక మేధా నంపద్వికాసములకు పూనుకొనుట మరియు సమాజ పరివర్తనకు తోడ్పడుట, పథగమన ప్రవృద్ధిలో అవసరమయ్యే అనేక యోగ్యతలు అవశ్యం అబ్బుతాయి. అవగాహనా పరిజ్ఞానాలు ఆధ్యాత్మిక లక్షణాలు, ప్రశంసనీయ వైఖరి అలాగే శక్తి నైపుణ్యాలు అవశ్యకముగా అబ్బుతాయి. బహాయిధర్మ ప్రబోధములు మరియు భౌతిక ఆధ్యాత్మిక నాగరికతను ముందుకు తీసుకెళ్తున్న బహాయి సమాజము యొక్క సంచితానుభవములే సంస్థాన పుస్తక పరిజ్ఞానానికి ఆధారము. ఒక వ్యక్తి తయారయ్యే స్థాయి మనము నిర్మించే సమాజము గురించి బహాఉల్లా దార్శనికతయే సంస్థానాన్ని ప్రేరేపించునది. ప్రతి పుస్తకము యొక్క ప్రతిభ బూగబులో వ్రాయబడిన ఈ దార్శనిక నేపథ్యరహితములగు సహయోగులందరూ ఈ దార్శనికతను అవలంబింతురని భావింపవైనది.

మతము సిద్ధాంతాలు ఆశ్రితులను ఆకర్షించుటకు సాధ్యమౌ సాధనములను వినియోగింప నాశిస్తున్న ప్రపంచములో, దివ్యధర్మమున కపరిచితుడగు వ్యక్తికి రూహి సంస్థాన ఉద్దేశ్యాల గురించి యథార్థముగా "నా మతమును మార్చుకోమందురా?" లేదా "నన్ను మతములో చేరమంటారా?" లాంటి అతి ప్రసిద్ధమగు ప్రశ్నలు వుండవచ్చును. అటువంటి ప్రశ్నలు, తరగతుల పారంపర్య ప్రయోజనాలు పైన సంక్షేపము చేసిన దానిని సవరించేందుకు శిక్షకుడికి అవకాశాన్ని కల్పిస్తాయి. బహాయీలు తమ మిత్రులను సమాజమునందు చేర్చజూచుట సహజమే. మతాంతరీకరణకు పూనుకొనుటను తమ బోధనలు నిరోధిస్తాయని శిక్షకుడు చెప్పవచ్చును. సేవా పథమునననుసరించుటకు సంస్థాన తరగతుల నిర్వాహణ బహాఉల్లా ప్రబోధములయవగాహన వెల్లవేళల హెచ్చించుటకు, అధ్యయన సాధనములను (materials) సందిగ్ధరహితముగా నిర్వహిస్తాయి: సమ్మతము, విశ్వాసము లనునవి ప్రతి వ్యక్తి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా యోచించుకోవలసిన విషయములు.

అవగాహనాంశయుక్తంగా, శిక్షణాతరగతులు పరంపరకే కేంద్రమై ఈ మొదటి పుస్తకము మొదలవుతుందనడము ఆశ్చర్యమేమిగాదు. పవిత్ర రచనలను చదవడమనగా, ఒక వ్యక్తి తన జీవిత కాలములో వేలవేల పుటలు చదవడములాంటిది కాదు. "బహాయి దివ్యలేఖనాలను అర్థం చేసుకోవడం" యను భాగము, పావన గ్రంథభాగముల ననుదినము పఠించి వాటి భావముపైన ధ్యానముజేసే అలవాటు పెంపొందించుకోవాలని ఆశిస్తుంది. ఈ అలవాటు సేవాపథాన్ని చేపట్టే సహయోగులకు గొప్పగా ఉపకరిస్తుంది. దాని అధ్యయనములో వారికి తోడ్పడుటకు, అవగాహనాంశముపైన శిక్షకుడు అత్యధికంగా దృష్టి యుంచాలి. బహాయీ లేఖనాలు, ప్రగాఢ ఆధ్యాత్మిక సత్యాలను కలిగియుండును. వాటి అనంతమగు భావమును అర్థం చేసుకోవడానికి మనం ప్రయత్నించిన కొలది, వాటి నిరిష్ట ముగింపున కెన్నటికి చేరలేమని గ్రహింతుము. సాధారణముగా మనం తొలిసారి చదివినపుడు గ్రంథభాగము యొక్క ప్రాథమిక భావాన్ని అర్థం చేసుకోగలము. 1వ విభాగము ప్రారంభస్థానములో నిలచును. ఆవ్విధముగా, "ప్రపంచాభ్యుదయమును పవిత్ర, మహత్తర కార్యముల ద్వారాను, శ్లాఘనీయ, సముచితవర్తన ద్వారాను సాధింపవచ్చును" అనెడి ఉల్లేఖనమును చదివిన పిదప, "ప్రపంచాభ్యుదయము యెట్లు సాధింపవచ్చును?" అని మామూలుగా అడగబడుదురు. తక్షణమే, ఈ రకమైన ప్రశ్నలు, అభ్యాసాలం దనేకములు బహు సరళములుగా తోచును. కాని సంవత్సారా అనుభవము, ఈ విధముగానే ఆరంభించాలనే సంస్థానము యొక్క నిర్ణయము సముచితపరచును. గ్రంథభాగములో సత్య సూక్ష్మము కనుగొనే యాతురలో తమ మేధస్సు దాని సహజ భావము నుపేక్షింపరాదు. అవగాహన యొక్క ఈ ప్రాథమిక స్థాయిపట్ల, అసక్తి సామూహిక సమాలోచనమునకు అవశ్యకముగా కూడా ఋజువై; దివ్య వివేకముచేత వ్యక్తిగత అభిప్రాయాలు సుటభసాధ్యమవుతున్నప్పుడు అది భావైక్యతకు బలమిచ్చును.

అనేక గ్రంథభాగముల సమీప భావమును గ్రహించుట, అసందర్భముగా వ్యస్థపదములపైన దీర్ఘమైన చర్చలు లాభింపవను విషయమును తెలియుట ఇక్కడ ముఖ్యము. ఒక సందర్భములో బృందము ఒక పదమును నిఘంటువులో చూడవలసిన అవసరము రావచ్చేమోనని చెప్పబడింది. అయితే పూర్తివాక్యాలనుండి, పేరాగ్రాఫ్నుండి పదముల భావమునెట్లు గ్రహింప వీలౌననునది సహయోగులే నేర్చుకోవాలి.

సమీప భావసామ్రాజ్యమును దాటి అవగాహనా విస్తృతమగుటకు నిర్దిష్టమైన భావమును తెలియజేసే ఉదాహరణలు, కథనాలు ఫలప్రదముగా యుండును. ఈ విషయములో ముక్కుసూటి అభ్యాసములే వినియోగింపనైనది. ఉదాహరణకు, రెండవ విభాగములో, వారప్పుడప్పుడే చదివిన గ్రంథభాగములో ఏవేని ప్రశంసింపదగిన

విశేష లక్షణములున్నవేమో నిర్ణయింపమని సహయోగులను అడుగుదురు. అదేమాదిరి అభ్యాసము 4వ విభాగములో ఐదు సద్గుణములను పేర్కొనుడని ''సమస్త మానవ లక్షణ ములకు మూలము,'' అని (సాహిత్యము) పవిత్ర రచనల్లో వ్రాయబడియున్న సత్యసంధతా రహితముగా వాటిలో దేనినైనా పొందుటకు వీలవుతుందేమో నిర్ణయించు డని ప్రోత్సహింపబడుదురు.

దాని ఉద్దేశ్యసాధన కొరకు ఇవ్వబడిన గ్రంథభాగములందలి కొన్ని అంతర్భావములను తర్కింపగల్గు సహయోగులు అవగాహనలో మరింత ముందుకు సాగాలని విభాగము అవశ్యాభ్యర్థన చేయును. 2వ విభాగములో, ''ప్రపంచంలో సజ్జనుల సంఖ్య ఎంత తక్కువగా ఉన్నదంటే అసలు వారి కార్యకలాపాలకు ఎలాంటి ప్రభావమూ లేదు,'' అను వాఙ్మూలము నిజమేనాయని వారు నిర్ణయింపవలసి యుండును. ఇక్కడ కేవలము అభిప్రాయమును రాబట్టుటే ఉద్దేశ్యము కాదు. శిక్షకుడు నిల్పివేసి సహయోగుల సమాధానాలకు కారణములు రాబట్టవలెను. ఆ వాఙ్మూలము అవశ్యముగా తప్పు కావలె, ఏలయనగా బృందము తుది నిర్ణయమునకు రావలసిన మునుపటి విభాగములోని మొదటి ఉల్లేఖనాన్ని అది ఖండిస్తుంది గావున, బహాయీలు తమ దోషములను ఒరుల ముందు ఒప్పుకొనవచ్చునా అను విషయము గూడ ఈ విధమైన అభ్యాసమునకు ఉదాహరణయే పాప విమోచనార్థము పాపములను ఒప్పుకొనుట పవిత్ర రచనల యందలి నిషేధమును సూచిస్తుంది. అధ్యయనము చేసిన ఏ గ్రంథము నందును స్పష్టముగా ప్రస్తావింపలేదు. ''నిన్ను పరిగణనకు పిలుచుటకు ముందుగనే, ప్రతిదినమున నిన్ను నీవే గణనకు తెచ్చుకో,'' అనెడి ప్రవచనము యొక్క భావమును కనుగొని వెలికి తీయవచ్చును.

విభాగములోని పరిశీలనలో వున్న గ్రంథభాగముల భావపరిధిని ఏవిధంగాను ఆవరింప జూడవు. ఇవ్వబడిన అభ్యాసముపై ఎంతమేరకు చర్చ జరగాలనే విషయముపై ప్రతి శిక్షకుడు దీర్ఘ యోచనచేయాలి. తత్సంబంధిత అనేక కల్పనల ప్రవేశములతో సాగే సుదీర్ఘ చర్చోపచర్చలు (అధ్యయన) సాధన వస్తువు (materials) యొక్క ప్రభావమును తగ్గిస్తుందను విషయమిక్కడ మదిలో వుంచుకోవాలి. ప్రతి బృందము యొక్క సముచిత అభ్యుదయ ఒరవడిని స్థాపించాలి. వారివారి పటిమల కనుగుణముగా నిశ్చల పురోగతిని సాధిస్తున్నామను విశిష్టభావన సహభాగులలో కలగాలి. త్వరత్వరగా విభాగాలను, ఆలోచన యొక్క విశ్లేషణ లేకుండా అభ్యాసాలను పైపైన చూసి దాటవేయకేండ శిక్షకుడు శ్రద్ధ వహించి యుండవలెను. ఈ విధముగా ఖాళీలను పూరిస్తూ సాగిన తరగతులు స్థిరమైన ఫలితాలనొందలేకపోయినవి.

కొంత ప్రస్తావింపదగిన కడపటి అంశము పాఠ్యసాధనములు(Material) ప్రవృద్ధ పరచిన శిక్షణా క్రమములో బృందములోని ప్రతిసభ్యుడు నిమగ్నమైయుండునట్లు చూడడం శిక్షకుడిపై యుంటుంది. ఏ వ్యక్తిని ఒత్తిడి చేయకుండా చర్చల్లో పాల్గొనేటట్లు చేయడం తరచూ ఒక సవాలే. ''ఇది మీకేమి అర్థమైంది?'' లాంటి ప్రశ్నలు అడగడం వలన ఈ సవాలును అరుదుగా ఎదుర్కోవచ్చునని మొదటినుండే గ్రహించాలి. ఈ రకమైన ప్రశ్నలు అభిప్రాయ స్థాయి పరిజ్ఞానాన్ని సత్యాన్ని మరుగుపరుస్తాయి. బృంద సభ్యులలో హెచ్చైన అవగాహనకు సహజముగా ఊతమిచ్చి సమాలోచన జరుగునట్టి వాతావరణమును కల్పించుట కష్టతరమని తెలియవచ్చును.

ఈ పుస్తకములోని 2వ భాగమునకు సంబంధించి, మొదటి దానివలెనె, ఆధ్యాత్మిక జీవితానికి అవశ్యకముగు అలవాటుతో నియమము తప్పక దైవ ప్రార్థన చేయడం. ''సేవా పథ'' మను అంశమును విభాగము ప్రారంభము లోనే స్పష్టము జేస్తూ ఈ పథాన నడచుటను, ద్వివిధ లక్ష్యాలతో మనస్సును లగ్నం చేయాలనియు సూచిస్తుంది. భవిష్యత్ తరగతులలో విస్తృతము గావింపబడే ఈ ధ్యేయ లక్షణాల అంతర్దృష్టిని అందించు ఉల్లేఖనాల

సంకలనమును సహాయోగులు ప్రారంభములోనే పరిశీలింతురు.

ఈ అంశానికి అడ్డుతెరకు విరుద్ధముగా, ఈ భాగము మనలను ప్రార్థన యొక్క ప్రాధాన్యతోపలబ్ధిని చేపట్టనిస్తుంది. మునుపటి పేరాగ్రాఫ్‌లందు వివరింపబడిన దానివలెనే యుండుదానిని సమీపించే విధానమున వలంబించును. పవిత్రరచనల నుండి సంగ్రహించి చదువబడుతున్న గ్రంథభాగముల భావమును గ్రహించుటలో పురోగతి కుపయుక్తమయ్యేటట్లు ప్రశ్నలు, అభ్యాసాలు ఏర్పరుపబడినవి. బృందము విభాగములో పురోగమిస్తూ వుండగా శిక్షకుడు గత అభ్యాసాలలో, వాఖ్యానాలలో పొడుకొన్న భావనలను విషదీకరిస్తూ సందేహనివృత్తి చేయవలసి యుండును. కొన్ని సంప్రదాయాల్లో, ఆచారాలు పద్ధతులలో మానవశరీర పోషణ కవసరమయ్యే ఆహారము కంటే తక్కువేమి కాని ఆత్మకాహారమగు ప్రార్థనను అతఃస్థితిని మరుగు పరచాయి.

అన్నింటికి మించి ఈ విభాగము సహాయోగులలో ''భగవంతునితో సంభాషించి'' ఆయనకు చేరువ గావడాన్ని మేల్కొల్ప నాశిస్తుంది. సంభోధింపబడిన అభిప్రాయములలో, ప్రార్థన స్థితిలోకి ప్రవేశించడమననేమి? అలా చేయునపుడు మన మనస్సులు మేధస్సుల స్థితి మనమొంటరిగా వున్నా, సమూహములో వున్నా పరిసర పరిస్థితుల పరికల్పన వంటివి వున్నాయి. వాస్తవముగా, సామూహిక ఆరాధన వలన ఉత్పన్నమైన చైతన్య సత్యము లకు, కొంత యోచించిన పిదప, సహాయోగులు ప్రార్థన భక్తి సమావేశాలు ఏర్పాటు చేసె యోచన చేయాలని సూచింపబడుదురు.

పుస్తకములోని తృతీయ విభాగము, ''జీవితము - మరణము'' యొక్క అధ్యయనము, సేవాపథములో అనుసరణీయ నిబద్ధతను దృఢపరచి, దాని ప్రగాఢ భావమును అందిస్తుందని ఆశింపనైనది. ఈ ప్రాపంచిక జీవిత ప్రపూర్ణానుబంధములో సేవను మిక్కిలిగా అవగాహన జేసుకొనిన, అది మన భౌతిక జీవితమునకు అతీతముగా యెదిగి భగవంతుని లోకములలో మన ఆత్మలు పురోగమిస్తుండగా శాశ్వతముగా కొనసాగుతుంది. శిక్షణా క్రమములో, సాంకేతిక శిక్షనకు విరుద్ధమైనట్లు సహాయోగులు వా రౌనర్చుదాని భావము ప్రాధాన్య తలయెడ అత్యధిక స్ఫురణ కల్గియుండాలి. అటువంటి స్ఫురణ హెచ్చి అనుభవము సూచిస్తేనే, వారి స్వాధ్యాయములో కార్యశీలురు, బాధ్యతాయుతులైన కార్యకర్తలుగా గ్రహింపగల్గుదురు.

పాఠ్యభాగములోని ప్రతి విభాగము బహాయీ పవిత్ర లేఖనములలోని 1 నుండి 3 ఉల్లేఖనాలు అభ్యాసముల అనుసరణతో ప్రారంభమవుతుంది. ఈ పాఠ్యభాగములో ఉల్లేఖించిన గ్రంథభాగముల భాష మునపటి రెండింటి కంటెను అత్యవశ్యకము బృందమునకు కఠిన పదముల గురించి దీర్ఘాలోచన యవశ్యముకాదు; అభ్యాసములు సంక్షిప్తంగా వెలువరించే యత్నంగా ప్రతి విభాగములో సంబోధింపబడిన దాని ప్రధాన సారాంశము ప్రతి యొక్కరు గ్రహించే విధంగా శిక్షకుడు ప్రయత్నిస్తాడు.

ఇవ్వబడిన విషయస్వభావము, నిర్దిష్టమైన ఉదాహరణలతో సమావృతమైన అభ్యాసాలు అతి తక్కువే. అధికశ్య ఊహకాత్మక స్థాయిలోనే సాగుతాయవి. అభ్యాసములలో అడిగిన కొన్ని ప్రశ్నలకు వెంటనే, సుస్పష్టముగా సమాధానములు చెప్పుటకు వీలుకాదని గమనించాలి. విషయావగాహన కొరకే అవి లేవనెత్తబడినవి; సహాయోగులు పూరకే అటువంటి ప్రశ్నల గురించి యోచిస్తే అధ్యయన లక్ష్యము నెరవేరుతుంది.

మొదటి పలు విభాగాలు ఈ జీవన ధరాతలముపైన మానవాస్తిత్వమును కల్పించే ఆత్మ దేహముల మధ్య సంబంధముపై దృష్టిసారిస్తాయి. ఆత్మ భౌతిక సత్యము కాదని ఈ విభాగాలలో ప్రస్తుతింపబడిన ప్రధాన సారాంశము;

దేహముతో దాని సంబంధాన్ని దర్పణములో అగుపించే దివ్వెతో పోల్చవచ్చును. దాని ఉపరితలముపై పేరుకుపోయిన దుమ్ముగాని, తుదకు దర్పణము పగిలిపోయినను దివ్వెయొక్క కాంతిపైన ఎట్టి ప్రభావముండదు. మృత్యువు అనునది స్థితిలో జరిగే మార్పు, అపుడు దేహాత్మల సంబంధము తెగిపోతుంది; తదనంతరము, ఆత్మ సృష్టికర్తవైపుకు నిరంతరముగా పురోగమిస్తుంది.

భగవంతుని తెలిసికోవడం, ఆయన సాక్షాత్కారప్రాప్తియను జీవిత పరమావధి అంశమునకు తరువాయిగా పాఠ్యభాగము మారుతుంది. ఇక్కడ రెండు బృహద్విషయముల చర్చ పరివృతమవుతుంది. మొదటిది ఈ ప్రపంచములో మన జీవితాల పరమావధి, రెండవది మరణాంతరము ఆత్మ పయనము. ఆత్మ భగవత్స్వరూపమై, ఆయన సకల నామములను, లక్షణములను ప్రతిఫలింపజేస్తుంది. అయిననూ మానవ శరీరములో అంతర్భూతమైన శక్తియై యున్నది; అది కేవలం ఎప్పటికప్పుడు మానవాళికి మార్గదర్శనం చేయుటకై ఆగమించే పావన అస్తిత్వాలగు భగవదవతారుల సహాయము చేతనే యవి వృద్ధినొందును. వారొసంగు ఆధ్యాత్మిక శిక్షణ ద్వారా మనలో నిక్షిప్తమై యున్న నిధులు వెలువరింపబడతాయి.

మరణాంతరం ఆత్మ పయనం గురించి, సహయోగులను ఆలోచింపజేయుటకై, భగవంతునికి విధేయులై యున్నవారు సంతోషాన్ని పొందుతారు; మన స్వీయ పర్యవసానమెట్లుండునో ఎన్నటికి యెరుగలేము గనుక మనం ఒకరినొకరం క్షమించుకోవాలి. ఒకరి కంటె మరియొకరు అధికులమని భావింపరాదు. ఈ ప్రపంచములో వలెనె అనంతర ప్రపంచములో ఆత్మ తన పురోగమనాన్ని కొనసాగిస్తూ మనం ఇక్కడ సంతరించుకున్న ఆధ్యాత్మిక సామర్థ్యాలు మనకు అక్కడ తోడ్పడి సహకరిస్తాయి; పైలోకాలలో మనకు ప్రియమైన వారిని గుర్తించగలిగి, ఈ ప్రపంచజీవితాలను గుర్తించుకొని పావనపుణ్యాత్ములగు వారి ఆత్మల సాంగత్యములో ఆనందిస్తాము; వంటి అభిప్రాయముల సరళి ఇవ్వబడుతుంది.

బహాఉల్లా పవిత్ర లేఖనాల నుండి ఉల్లేఖింపబడిన గ్రంథభాగముతో ఈ పాఠ్యభాగము ముగుస్తుంది, అందులో అనంతర ప్రపంచ ప్రయోజనాల అభయమివ్వబడి మనకు దుఃఖ కారకములగు మార్పులకు అవకాశాలకు తావివ్వగూడదని చెప్పనైనది. తమ స్వీయ జీవితాల కొఱకు అధ్యయనము జేసిన భావనలపైన సహయోగులు ఆలోచించాలని అభ్యర్థింపనైనది.



# బహాయి దివ్యలేఖనాలను అర్థం చేసుకోవడం

## ఉద్దేశ్యం

అనుదినమూ పవిత్రలేఖన భాగాలను పఠించి,
వాటి భావాన్ని సమీక్షించుకునే
అలవాటును పటిష్టపరచడం

## 1వ విభాగము

అనుదినమూ, పావన లేఖనాల గ్రంథభాగాలను పఠించి వాటి భావాన్ని మననం చేసుకునే అలవాటును వృద్ధిచేసుకుని, పటిష్ట పరచుకోవడంలో మీకు సహకరించడమే యీ భాగం యొక్క ఉద్దేశ్యం. పావనలేఖనాల నుండి సంగ్రహించిన ఒక ఏకవాక్య ప్రవచనాన్ని చదివి ఒక ప్రశ్నకు బదులివ్వమని అడిగే సులభమైన అభ్యాసంతో మొదలవుతుంది యీ భాగం; ఆ ప్రవచనమే, ఆ ప్రశ్నకు జవా బౌతుంది. చేయడానికి సులభంగానే ఉన్నప్పటికీ, ప్రస్తావితమైన ప్రవచనాల అర్థాన్ని సమీక్షించుకుని, వాటిని కంఠస్థం చేయడంలో, అభ్యాసం మీకు తోడ్పడుతుంది.

> **''ప్రపంచాభ్యుదయమును పవిత్ర, మహత్తర కార్యముల ద్వారాను, శ్లాఘనీయ, సముచితవర్తన ద్వారాను సాధింపవచ్చును.''[1]**

1. ప్రపంచాభ్యుదయమును ఎలా సాధించవచ్చు? ______________________________

______________________________________________

> **''ఓ బహా జనులారా! మాటలకు చేతలు విరుద్ధముగనుండు వారి మార్గములను మీ రనుసరింతురేమో, జాగ్రత్త.''[2]**

2. ఎవరి మార్గములను మనం అనుసరించకూడదు? ______________________________

______________________________________________

> **''ఓ అస్తిత్వకుమారా! నిన్ను పరిగణనకు పిలుచుటకు ముందుగనే, ప్రతిదినమున నిన్ను నీవే గణనకు తెచ్చుకో . . . ''[3]**

3. పరిగణనకు పిలువబడేందుకు ముందుగనే మనమేం చేయాలి? ______________________________

______________________________________________

> **''వచించు: ఓ సోదరులారా! మాటలను కాదు, కార్యములను మీకలంకరణములు కానిండు.''[4]**

4. ఏవి మనకు అసలైన అలంకరణములు కావాలి? ______________________________

______________________________________________

> **'' పవిత్రవచనములును, నిర్మలదైవిక కృత్యములును మహోత్కృష్ట కీర్తిస్వర్గమున కధిరోహించును.''[5]**

5. పవిత్ర వచనములు, నిర్మల దైవిక కృత్యములు ఏమౌతాయి? ______________________________

______________________________________________

## 2వ విభాగము

మీరిప్పుడే చదివిన ఉల్లేఖనాలకు సంబంధించి పలు అభ్యాసాలను ఈ క్రింద ఉన్నాయి. గ్రంథభాగాల ప్రాధాన్యతపై మీ బృందంలో మరింతగా సమీక్షించుకోవడంలో తోడ్పడేందుకే వాటిని ఉద్దేశించడం జరిగింది; వాటిని యాంత్రికంగా చేయడానికి వీలు లేదు. అంటే, ప్రతి అభ్యాసానికీ సుదీర్ఘ చర్చ అవసరమౌతుందని అర్థం కాదు. అయితే, అభ్యాసం కష్టతరమైనదైతే, దానిని సమగ్రంగా గ్రహించడంలో, మీ బృంద శిక్షకుడు మీకు సహకరిస్తాడు.

1. ''శ్లాఘనీయ'' అంటే మెచ్చదగిన అని అర్థం. ఈ క్రిందివాటిలో ఏవేవి శ్లాఘనీయమైనవి?

____ మంచి కార్యకర్త కావడం

____ ఇతరులను గౌరవించడం

____ చదువరి కావడం

____ అబద్ధాలకోరు కావడం

____ సోమరి కావడం

____ ఇతరులకు సేవ చేయడం

2. ''నిన్ను పరిగణనకు పిలుచుటకు ముందుగనే'' నన్న పదబంధానికి అర్థం ఏమిటి? ______________

__________________________________________________________________________

3. ఈ క్రింది వ్యాఖ్యలలో ఏవి నిజమైనవి?

____ ప్రపంచంలో సజ్జనుల సంఖ్య ఎంత తక్కువగా ఉన్నదంటే అసలు వారి కార్యకలాపాలకు ఎలాంటి ప్రభావమూ లేదు.

____ ఏ అంశమైనా ఇతరుల అభిప్రాయాలతో ఏకీభవించినప్పుడే సముచితం.

____ ఏ అంశమైనా భగవంతుని దివ్యబోధనలతో ఏకీభవించినప్పుడే సముచితం.

4. ఈ క్రిందివాటిలో ఏవి నిర్మల దైవిక కృత్యములు:

____ పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ, వారికి చదువు చెప్పడం

____ దొంగిలించడం.

____ ఇతరుల ప్రగతికై ప్రార్థించడం

____ చిక్కునుండి బైటపడేందుకని, చిన్న అబద్ధాన్ని చెప్పడం.

____ ఇతరులకు సాయపడి, ప్రతిఫలాన్ని ఆశించడం.

5. ఒక వ్యక్తి మాటలు - ఇక్కడున్న ఏ పరిస్థితుల్లో, అతని లేదా ఆమె చేతలకు భిన్నంగా ఉన్నట్లు?

_____ ఒక వ్యక్తి మనమందరమూ ఐకమత్యంతో ఉండాలని మళ్ళీమళ్ళీ చెబుతూ తానే కలహానికి కారకుడిగా ప్రవర్తిస్తాడు.

_____ ఒక వ్యక్తి సౌశీల్య జీవిత విలువలను ప్రశంసిస్తుంటాడు; అయితే, అతనికే వివాహేతర లైంగిక సంబంధాలుంటాయి.

_____ ఒక వ్యక్తి మద్యపానాన్ని నిషేధించిన మతాన్ని అనుసరిస్తూనే, తరచుగా మద్యాన్ని సేవిస్తూ ఉంటాడు.

_____ ఒక వ్యక్తి స్త్రీ పురుష సమానత్వాన్ని సమర్థిస్తాడు; కాని ఒక యజమానిగా ఒకే పనికి పురుషులకన్నా స్త్రీలకు తక్కువ వేతనాన్ని చెల్లిస్తాడు.

6. ఒక బహాయి తన తప్పును వేరొకరి సమక్షంలో ఒప్పుకోవచ్చునా? ______________________________

________________________________________________________________

7. తప్పును ఒప్పుకునేందుకు బదులుగా అతడు లేదా ఆమె ఏం చేయాలి? ______________________

________________________________________________________________

8. ''మహోత్కృష్ట కీర్తిస్వర్గ '' మనే పదబంధానికి అర్థం ఏమిటి?_______________________________

________________________________________________________________

9. చెడ్డపనుల ప్రభావం ప్రపంచం మీద ఎలా ఉంటుంది? ______________________________

________________________________________________________________

10. చెడ్డపనుల ప్రభావం, వాటిని చేసేవారి మీద ఎలా ఉంటుంది? ___________________________

________________________________________________________________

## 3వ విభాగము

ఇప్పుడు ఈ దిగువన ఉన్న పవిత్ర లేఖనాలలోని ఉల్లేఖనాలను చదివి పర్యాలోచించండి. ఆపై వాటిని కంఠస్థం చేసుకునేందుకు యత్నించండి.

**''సత్యసంధత సమస్త మానవ లక్షణములకు మూలము.''**[6]

1. సమస్త మానవ లక్షణాలకూ మూలం ఏమిటి? ______________________________________

________________________________________________________________

**''సత్యసంధత లేనిచో, సమస్త దైవలోకముల యందునను ప్రగతియును, విజయమును యే జీవికైనను అసాధ్యములే.''**[6]

2. సత్యసంధత లేకపోతే అసాధ్యమయ్యేవి ఏవి? ______________________________

______________________________

**''ఓ జనులారా, మీ జిహ్వలను సత్యసంధతతో శోభాయమానమొనరింపుడు, న్యాయాభరణ ముతో మీ యాత్మల నలంకరించుకొనుడు.''[8]**

3. మన జిహ్వలను దేనితో శోభాయమానం చేసుకోవాలి? ______________________________

______________________________

4. మన ఆత్మలను మనం దేనితో అలంకరించుకోవాలి? ______________________________

______________________________

**''నీ దృష్టిని పవిత్రముగ, నీ హస్తమును విధేయముగ, నీ జిహ్వను సత్యవంతముగ, ఇక నీ హృదయమును జ్ఞానవంతముగ నుండనిమ్ము.''[9]**

5. ఎలా ఉండాలి మన దృష్టి ? ______________ మన హస్తం? ______________

మన జిహ్వ? ______________ మన హృదయం? ______________

**''భగవత్పుటవేశ్మమున వసియింపుచు, అనంత యశోపీఠములపై ప్రతిష్ఠితులైన వారు, తామాకలితో మరణింపుచున్నను, తమ హస్తములను జాచి, తమ సామీప్యుని సొత్తును - ఆతడెంత దుష్టుడైనను, వ్యర్థుడైనను - అన్యాయముగ ననుభవింప తిరస్కరింతురు.''[10]**

6. మనం ఆకలితో మరణిస్తున్నప్పటికీ, దేనిని నిరాకరించాలి? ______________________________

______________________________

## 4వ విభాగము

ఈ భాగంలోని కొన్ని అభ్యాసాలు నిర్దిష్టమైన సమాధానాలను ఆశిస్తాయని, బహుశః మీరు రెండవ విభాగంలో గమనించే ఉంటారు. అలాంటి సందర్భాలలో సమాధానానికి సంబంధించి సందేహం కలిగినట్లైతే, మీరు, మీరు, మీసాటి సహయోగులూ ఏకాభిప్రాయానికి రావడంలో మీ బృంద శిక్షకుడు మీకు సహకరింప గలడు. ఇక మిగిలిన అభ్యాసాలకు చర్చయే సముచితం, ఎలాంటి విశేషమైన సమాధానాన్నీ ఆశించడానికి లేదు. దిగువన ఉన్న అభ్యాసాలలో 3వది, మొదటి రకానికి చెందుతుండగా, 6వది రెండవ రకానికి చెందుతుంది.

1. సత్యసంధత సమస్త మానవ సద్గుణాలకు మూలం. ఐదు సద్గుణాలను వ్రాయండి. ______________

______________________________

______________________________

2. సత్యసంధత లేకుండా మనం ఈ సద్గుణాలను అలవరచుకోగలమా? ______________________________

3. ఈ క్రింది వ్యాఖ్యలలో ఏవి నిజమో నిర్ణయించండి:

____ అబద్ధాలను చెప్పినా మనిషి నిష్పక్షపాతి కాగలడు.

____ దొంగిలించేవాడి హస్తం విశ్వసనీయం.

____ తనది కాని దానిని, విశ్వసనీయ హస్తం ఎన్నడూ తాకదు.

____ అసభ్య లైంగిక చిత్రాలను చూడడం, పవిత్రదృష్టిని కలిగి యుండుడన్న బహాఉల్లా ఉపదేశానికి విరుద్ధం.

____ సత్యసంధత అంటే అసత్యాన్ని ఆడకపోవడం.

____ నిజాయితీ - ఆత్మకు ఆభరణం.

____ సత్యసంధుడు కాని వ్యక్తి, ఆధ్యాత్మికంగా వృద్ధి చెందగలడు.

____ అప్పుడప్పుడు అబద్ధమాడినా తప్పులేదు.

____ ఆకలితో ఉన్నప్పుడు దొంగతనం - భగవంతుడి దృష్టిలో - ఆమోదనీయమే.

____ ఏ వస్తువునైనా, తరువాత తిరిగి ఇచ్చివేస్తామన్న భావంతో, దాని యజమాని అనుమతి లేకుండా తీసుకోవడం, దొంగతనం కాదు.

____ ఒక మిత్రుడికి బోలెడన్ని పండ్లు కాసిన చెట్టు ఉండి ఉంటే, వాటిలో కొన్నింటిని అతని అనుమతి లేకుండా తీసుకోవడం తప్పు కాదు.

____ మనం నిజాయితీగా నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ, సత్యసంధుల మైనప్పుడు, మన హృదయం జ్ఞానవంతమౌతుంది.

____ కొంచెమైనా మోసం చేయకుండా వ్యాపారాన్ని విజయవంతం చేసుకోవడం అసాధ్యం.

4. మనిషి తనతో తాను అబద్ధమాడటం సాధ్యమేనా? ____________________

5. మనం అబద్ధమాడినప్పుడు కోల్పోయేదేమిటి? ____________________

____________________

6. మనమంతా సత్యసంధతను, నిజాయితీని అలవరచుకుంటే ప్రపంచం ఎలా ఉంటుంది? ________

____________________

____________________

____________________

## 5వ విభాగము

ఈ క్రింది ఉల్లేఖనాలను అధ్యయనం చేసి, కంఠస్థం చేయడానికి ప్రయత్నించండి. పవిత్ర లేఖన భాగాలను కంఠస్థం చేయడం ఎంతో సత్ఫలితాన్నిస్తుంది; కనుక మీరు అందుకు శాయశక్తులా యత్నించాలి. కాని, అలా

అందరూ, అలా ఆయా గ్రంథభాగాలను సులభంగా కంఠస్థం చేయలేరనుకోండి. అయితే, ఆయా భావాలను మనస్సులలో శిలాక్షరాలుగా చెక్కుకుని, వాటిని మూలపాఠానికి సాధ్యమైనంత దగ్గరగా ఉండే మాటలలో వ్యక్తం చేసేందుకు ప్రయత్నించడం మనకు ఉపకరిస్తుంది.

> ''దయాన్విత జిహ్వ మానవహృదయముల కాకర్షకము. ఆత్మకు ఆహారమది, వాక్కుల నర్థవంతము గావించునదది, జ్ఞానవివేకముల దీప్తికి మూలస్థానమది.''[11]

1. దయాన్విత జిహ్వను ఎలా వర్ణించవచ్చు? ______________________________

______________________________

______________________________

______________________________

2. వాక్కు(మాట) లపై దయాన్విత జిహ్వ ప్రభావం ఎలా ఉంటుంది? ______________________________

______________________________

> ''భగవత్ప్రియతములైన యో జనులారా! ఈ పవిత్ర ధార్మికవిధానమున విభేద, వివాదముల కెవ్విధముగను అనుమతి లేదు. దురాక్రమణసేయు ప్రతి యొక్కడును దైవానుగ్రహమును కోల్పోవును.''[12]

3. ఈ ఉల్లేఖనం ప్రకారం, ఈ సంవిధానంలో వేటిని అనుమతించడం జరగలేదు? ______________________________

______________________________

______________________________

4. దురాక్రమణ చేసేవాడు తనను తాను ఏం చేసుకుంటాడు? ______________________________

______________________________

> ''ఈ యుగమున భగవత్ప్రియతముల యందలి విరోధము, కలహము, పోరాటము, విరక్తి, నిర్లిప్తతలు దక్క వేరేదియును, ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలదు.''[13]

5. ఎటువంటి పరిస్థితులు దివ్యధర్మానికి తీవ్రతర హానిని కలిగిస్తాయి? ______________________________

______________________________

______________________________

> ''కేవలము మాటలలో ప్రేమను ప్రదర్శించుటతో సంతృప్తినొందకు, నీ మార్గమున తారసిల్లిన వారందరి నిమిత్తమును నీ హృదయమును వాత్సల్యముతో జ్వలియింప నిమ్ము.''[14]

6. ఎటువంటి స్నేహంతో మనం సంతృప్తిని చెందకూడదు? ______________________________

7. మన హృదయంలో తేజోభరితంగా జ్వలించవలసిందేమిటి ? ______________________________

"యుద్ధపు టాలోచన కల్గినపుడు, దాని నంతకు మించిన శాంతభావనతో ఎదిరించండి. విద్వేషభావ మంతకన్నను శక్తిసమన్వితమైన ప్రేమభావముతో నిర్మూతిలము కావలె."[15]

8. యుద్ధపు టాలోచనను దేనితో ఎదిరించాలి? ____________________

____________________

9. విద్వేషభావాన్ని దేనితో నిర్మూలించాలి? ____________________

____________________

## 6వ విభాగము

పై ఉల్లేఖనాలను మనస్సులో ఉంచుకుని, ఈ క్రింది అభ్యాసాలను చేయండి:

1. "ఆకర్షకము"అంటే అయస్కాంతానికి మరో పేరు. దయాన్విత జిహ్వ (నాలుక) ఆకర్షకంగా ఎలా పనిచేస్తుంది?

____________________

2. ఈ క్రింది పదబంధాలు దయాన్విత జిహ్వనుండి వెలువడతాయేమో నిర్ణయించండి:

____ "నన్ను విసిగించకు!"

____ "నన్నెందుకు అర్థం చేసుకోవు?"

____ "కాస్త ఆగుతావా, ప్లీజ్?"

____ "ఎంత ఘోరమైన పిల్లలో!"

____ "థ్యాంక్యూ, చాలా మంచివాడివి."

____ "నీకివ్వడానికి నా కిప్పుడు బొత్తిగా సమయం లేదు, పనిలో ఉన్నాను."

2. క్రింద ఉన్న ఏ సందర్భాలలో విభేదం, వివాదం ఉన్నట్లు?

____ సమాలోచన సమయంలో ఇద్దరు వ్యక్తులు ఏదో విషయంపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తారు.

____ సమాలోచన సమయంలో ఇద్దరు వ్యక్తులు మనస్తాపం చెంది, వాదించుకుంటారు.

____ ఇద్దరు వ్యక్తులు వారంవారం జరిగే ఆధ్యాత్మిక/భక్తి సమావేశానికి వెళ్లడం మానివేస్తారు; ఎందుకంటే, ఆ ఇద్దరికీ పరస్పరం మాటల్లేవు.

____ ఏదో ప్రణాళిక గురించి కలిసి పనిచేస్తున్న బృంద సభ్యులలో కొందరు, తక్కినవారు తమ బాధ్యతలను నిర్వర్తించడం లేదని అదేపనిగా ఫిర్యాదు చేస్తున్నారు.

4. ఇక్కడున్న సందర్భాలలో ఏవి, విరక్తి సంకేతాలను సూచిస్తాయి?

_____ ఇద్దరు మిత్రులు ఒకరికొకరు వీధిలో తారసపడతారు, కాని ఒకరినొకరు పట్టించుకోరు.

_____ ఆధ్యాత్మిక/భక్తి సమావేశానికి చేరుకోవడంతోనే, ఒకామెకు ప్రతి ఒక్కరూ అభివాదం చేస్తారు.

_____ ఒకరిపట్ల ఒకరు మర్యాదగా ఉంటున్నప్పటికీ, బృందసభ్యు లిద్దరికి ఒక ప్రణాళిక విషయంలో కలిసి పని చేయడానికి అయిష్టంగా ఉన్నారు.

5. ఈ క్రింది వ్యాఖ్యలు సత్యమేనా? నిర్ణయించండి:

_____ ఎవరైనా సరే, తాను ఇతరుల గురించి తానేమనుకుంటున్నదీ సరిగ్గా చెప్పాలి; వారి మనస్సులు నొచ్చుకున్నా ఏమీ ఫర్వాలేదు.

_____ సంక్షోభ నివారణకు అబద్ధాలు చెప్పినా ఫర్వాలేదు.

_____ ప్రేమతోనూ, ఆదరంతోనూ సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

_____ ప్రేమతో పలికినప్పుడు మాటలు మరింత ప్రభావశీలంగా ఉంటాయి.

_____ ఎవరైనా తగాదాను మొదలుపెడితే, మనమూ తగాదా పడటం తప్పుకాదు.

_____ అనారోగ్యంగానో, విచారంగానో ఉన్నప్పుడు ఇతరులతో కటువుగా వ్యవహరించే హక్కు మనకుంది.

_____ ఇతరులు తప్పు చేసినప్పుడు, వారిని చూసి నవ్వడం నిర్దాక్షిణ్యమే.

_____ మిత్రుల మధ్య విభేదాలు ఏర్పడినప్పుడు, పరస్పరం దగ్గరయ్యేందుకై వారిలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక యత్నాన్ని చేయాలి.

_____ మిత్రుల మధ్య విభేదాలు ఏర్పడినప్పుడు, ప్రతివారూ - తాము పరస్పరం దగ్గరయ్యేందుకు రెండవవారు ప్రయత్నం చేసేంతవరకూ నిరీక్షించాలి.

## 7వ విభాగము

ఈ క్రింది ఉల్లేఖనాలను అధ్యయనం చేసి, కంఠస్థం చేయండి:

**"... పరోక్షనింద హృదయజ్యోతి నార్పివైచి, ఆత్మ జీవనము నంతమొందించును."[16]**

**"నీవు పాపివై యున్నంత వరకు, యితరుల పాపముల నుచ్చరింపకు."[17]**

**"నీపరముగ పల్కెడు చెడుమాటలు నీకు వినపడకుండుటకు, నీవు చెడు అనకు; నీ దోషములు పెద్దవిగా నగుపడకుండుటకు, పరుల దోషములను బృహత్తర మొనరింపకు ..."[18]**

**"ఓ అస్తిత్వకుమారా! నీ దోషములను మరచి యితరుల దోషముల యెడ నిరతుడ వగుదు వేల?"[19]**

1. పరోక్షనింద చేసే వాని మీద పరోక్షనింద ప్రభావం ఎలా ఉంటుంది? ______________________________

____________________________________________________________

2. ఇతరుల పాపాలను గురించి ఉచ్ఛరించడానికి ముందు మనం ఆలోచించ వలసిందేమిటి? __________

____________________________________________________________

3. పరుల దోషాలను బృహత్తరం గావిస్తే, మనకేం జరుగుతుంది? ______________________________

____________________________________________________________

4. ఇతరుల దోషాలను గురించి ఆలోచించడానికి ముందు మనం గుర్తు చేసుకోవలసిం దేమిటి? ________

____________________________________________________________

## 8వ విభాగము

పై ఉల్లేఖనాలను మనస్సులో ఉంచుకుని ఈ క్రింది అభ్యాసాలను చేయండి:

1. ఇతరుల దోషాలపై దృష్టిని పెట్టే వ్యక్తి ఆత్మాభ్యుదయానికి ఏం జరుగుతుంది? ____________________

____________________________________________________________

2. బహాయి సమాజంపై పరోక్షనింద ప్రభావం ఎలా ఉంటుంది? ______________________________

____________________________________________________________

3. ఒక మిత్రుడు వేరొకరి తప్పులను గురించి మాట్లాడ నారంభించినప్పుడు మీరేం చేస్తారు? ___________

____________________________________________________________

4. ఈ క్రింది వ్యాఖ్యలు సత్యమో, అసత్యమో నిర్ణయించండి:

_____ మనం ఎవరివైనా నిజమైన తప్పులను గురించి మాట్లాడుతున్నామంటే, మనం పరోక్షనింద చేయడం లేదన్నమాట.

_____ మనం ఒక వ్యక్తిలోని సుగుణాలను గురించీ, అదే సమయంలో అతని తప్పులను గురించీ మాట్లాడుతున్నామంటే, మనం పరోక్షనింద చేయడం లేదన్నమాట.

_____ పరోక్షనింద మన సంఘంలో ఒక మామూలు సంప్రదాయమై పోయింది; దానికి దూరంగా ఉండగలిగే క్రమశిక్షణను మనం అలవరచుకోవాలి.

_____ వేరొక వ్యక్తిని గురించి మనం అన్న మాటలను తిరిగి (ఇంకెక్కడా) ప్రస్తావించనని, శ్రోత మాటను ఇచ్చినట్లైతే, పరోక్షనిందవల్ల ఎలాంటి హానీ లేదు.

_____ ఐక్యతకు ప్రబలశత్రువులలో పరోక్షనింద ఒకటి.

_____ ఎప్పుడూ ఇతరుల గురించే మాట్లాడుతూ ఉండే అలవాటును మనం చేసుకున్న ట్లైతే, మనం పరోక్షనిందలోకి జారిపోగలం.

_____ కొన్ని బాధ్యతల అప్పగింత కోసమని, వివిధ వ్యక్తుల సామర్ధ్యాలపై స్థానిక ఆధ్యాత్మిక సభ సమావేశంలో చర్చించడం జరిగిందంటే, అది పరోక్షనిందే.

_____ పరోక్షనింద చేయాలన్న కాంక్ష కలిగినప్పుడు, మనం మన స్వీయ తప్పిదాలను గుర్తు చేసుకోవాలి.

_____ దివ్యధర్మానికో, సమాజానికో ఏదో హానికరమైన దానిని చేస్తున్న వ్యక్తిని గురించి మనకు తెలిసినప్పుడు, మనం దానిని సమాజసభ్యులతో చర్చించాలి.

_____ దివ్యధర్మానికో, సమాజానికో ఏదో హానికరమైన కార్యాన్ని చేస్తున్న ఒక వ్యక్తిని గురించి మనకు తెలిసినప్పుడు, మనం దానిని కేవలం స్థానిక ఆధ్యాత్మిక సభకు మాత్రమే తెలియచేయాలి.

_____ వివాహితజంట మధ్య పరస్పరం రహస్యాలు ఉండకూడదు కనుక, ఇతరుల దోషాలను గురించి వారు మాట్లాడుకోవడం తప్పు కాదు.

## 9వ విభాగము

ఆరంభంలోనే ప్రస్తావించినట్లు, పాల్గొనేవారికి - అనుదినమూ పావన దివ్యలేఖన భాగాలను పఠించి వాటి భావాన్ని గురించి పర్యాలోచించే అలవాటును పెంపొందించుకుని, పటిష్టపరుచుకోవడంలో- సహకరించడమే, ఈ విభాగం యొక్క ఉద్దేశ్యం. ప్రతి ఉదయానా, సాయంకాలానా భగవత్ప్రవచనాల పఠనం మన ఆధ్యాత్మికాభ్యు దయానికి హితకర మన్నది బహాఉల్లా ప్రబోధం. ఈ విధిని నెరవేర్చడం ద్వారా మనం అందుకునే అనుగ్రహాలను ఈ దిగువన ఉన్న గ్రంథభాగం మనకు గుర్తు చేస్తుంది; కనుక, దీనిని కంఠస్థం చేయమని మిమ్మల్ని ప్రోత్సహించడ మైనది.

> **"మిమ్మల్ని మీరు నా ప్రవచన పయోనిధి యందు ముంచివేసుకొనండి. తద్వారా, దానియందు నిక్షిప్తం కాబడి యున్న రహస్యాలను బహిర్గతం చేయవచ్చును, మరియు, దాని అగాధాలలో దాగియున్న వివేక మౌక్తికాలను కనుగొనవచ్చును."**[20]

ఈ భాగాన్ని పూర్తి చేయడం జరిగింది కనుక, బహాఉల్లా దివ్యలేఖనాల పుస్తకా న్నొకదానిని సంపాదించి, అనుదినమూ దానిని అధ్యయనం చేయవచ్చు. ఇందుకు సంబంధించి, 'బహాఉల్లా నిగూఢ ప్రవచనములు', ఉత్తమమైన తొలి ఎంపిక కాగలదు.

## ప్రస్తావిత గ్రంథాలు

1. Bahá’u’lláh, cited by Shoghi Effendi, *The Advent of Divine Justice* (Wilmette: Bahá’í Publishing Trust, 2006, 2018 printing), par. 39, p. 36-37.

2. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2020, 139, [Bahá’u’lláh, *Gleanings from the Writings of Bahá’u’lláh* (Wilmette: Bahá’í Publishing Trust, 1983, 2017 printing), CXXXIX, par. 8, p. 345.]

3. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2018, అరబ్బీ # 31 [Bahá’u’lláh, *The Hidden Words* (Wilmette: Bahá’í Publishing Trust, 2003, 2012 printing), Arabic no. 31, p. 11]

4. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, పారశీకం # 5 [Bahá’u’lláh, *The Hidden Words*, Persian no. 5, p. 24]

5. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, పారశీకం # 69 [Bahá’u’lláh, *The Hidden Words*, Persian no. 69, p. 46]

6. ‘Abdu’l-Bahá’, cited by Shoghi Effendi, *The Advent of Divine Justice,* p. 39.

7. ‘Abdu’l-Bahá’, cited by Shoghi Effendi, *The Advent of Divine Justice,* p. 39.

8. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #136 [Bahá’u’lláh, *Gleanings from the Writings of Bahá’u’lláh*., CXXXVI, par. 6, p. 336]

9. *Tablets of Bahá’u’lláh Revealed after the Kitáb-i-Aqdas* (Wilmette: Bahá’í Publishing Trust, 1988, 2005 printing), no. 9.5, p. 138.

10. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #137 [Bahá’u’lláh, *Gleanings from the Writings of Bahá’u’lláh*, CXXXVII, par. 3, p. 338.]

11. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #132 [Bahá’u’lláh, *Gleanings from the Writings of Bahá’u’lláh*, CXXXII, par. 5, p. 327.]

12. అబ్దుల్-బహా వీలునామా-శాసనగ్రంథము, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2021, పు. 24 [*Will and Testament of ‘Abdu’l-Bahá* (Wilmette: Bahá’í Publishing Trust, 1944, 2013 printing) p.26.]

13. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #5 [Bahá’u’lláh, *Gleanings from the Writings of Bahá’u’lláh*, V par. 5, p. 8.]

14. From a talk given on 16 and 17 October 1911, published in *Paris Talks: Addresses Given by ‘Abdu’l-Bahá’ in 1911* (Wilmette: Bahá’í Publishing Trust, 2006, 2016 printing) no.1.7, p. 6.

15. From a talk given by ‘Abdu’l-Bahá’ on 21 October 1911, Ibid., no. 6.7, p. 22.

16. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #125 [Bahá’u’lláh, *Gleanings from the Writings of Bahá’u’lláh*, CXXV, par. 3, p. 300].

17. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, అరబ్బీ # 27 [Bahá’u’lláh, *The Hidden Words*, Arabic no. 27, p. 10]

18. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, పారశీకం # 44 [Bahá’u’lláh, *The Hidden Words*, Persian no. 44, p. 37]

19. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, అరబ్బీ # 26 [Bahá’u’lláh, *The Hidden Words*, Arabic no. 26, p. 10]

20. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #70 [Bahá’u’lláh, *Gleanings from the Writings of Bahá’u’lláh*, LXX, par. 2, p. 154].



# ప్రార్థన

### ఉద్దేశ్యం

ప్రార్థన ప్రాధాన్యతను సమీక్షించడం,
అనుదినమూ ప్రార్థన చేసే అలవాటును
పటిష్ట పరచడం.

## 1వ విభాగము

రూహీ సంస్థాన శిక్షణా క్రమాలను - వాటిలో పాల్గొనే వారు సేవా పథంలో పయనించడంలో తోడ్పడేందుకై ఉద్దేశించడం జరిగింది. ఆధ్యాత్మికంగానూ, మేధోపరంగానూ అభివృద్ధి చెందడం, సమాజ పరివర్తనకు తోడ్పడడం అనే ద్వివిధ లక్ష్యసాధనా భావాలతో ప్రేరితులమై, మనం ఈ సేవాపథంలో పయనిస్తాం. మన లక్ష్యానికి సంబంధించిన ఈ రెండు అంశాలూ పరస్పరం అవిభాజ్యమైనవి. ఒకానొక గ్రంథభాగంలో బహాఉల్లా మనకిలా ప్రబోధిస్తున్నాడు:

> **"ఓ భగవత్ప్రజలారా! మీ స్వీయవ్యవహారనిరతులు కావలదు; మానవాళి యైశ్వర్యములను పునరుద్ధరించునట్టి, మానవహృదయములనూ, ఆత్మలనూ పునీత మొనరించునట్టి దానిపై మీ యాలోచనలను నిలువనిండు."**[1]

మరొక గ్రంథభాగంలో, ఆయన ఇలా స్పష్టీకరిస్తున్నాడు:

> **"... మర్త్యమానవులు పూర్ణశూన్యమునుండి అస్తిత్వలోకములోని కడుగిడుటకు హేతువు - ప్రపంచశ్రేయస్సునకు పాటువడుచు, సానుకూల, సామరస్యములతో సహవసించుటయే."**[2]

మన అంతర్గత స్థితికి సంబంధించి, ఇలా ప్రకటిస్తున్నా డాయన:

> **"స్వచ్ఛమగు హృదయ మొక దర్పణము; అందున సత్యసూర్యుడు భాసిల్లి అనంతారుణోదయ మగునటుల ప్రేమ, భగవంతుడు దక్క సమస్తముతో తెగద్రెంపులను మెఱుగుటాయితో దానిని శుద్ధము గావింపుము."**[3]

ఇక, అబ్దుల్ బహా మనకిలా చెబుతున్నాడు:

> **"మీరు దివ్యవితరణముల గ్రహీత లగుటకై, మీ మనస్సులు స్వచ్ఛములును, మీ యుద్దేశ్యములు నిష్కల్మషములును కావలె."**[4]

1. మన అలోచనల, వ్యవహారాల దృష్టి ఎలా ఉండాలి? ______________________________

______________________________________________________________

______________________________________________________________

2. పూర్ణశూన్యం నుండి, అస్తిత్వప్రపంచంలోకి మనం ఎందు నిమిత్తం అడుగిడినాము? ______________

______________________________________________________________

______________________________________________________________

______________________________________________________________

3. మన హృదయ దర్పణాన్ని దేనితో ప్రక్షాళించాలి? ______________________________

______________________________________________________________

4. దివ్యవితరణలను ఆకర్షించే కొన్ని పరిస్థితులను పేర్కొనండి.________________________________

________________________________________________________________

5. ఇక్కడున్న వాటిల్లో ఏది నిజం?

- ముందు నీ మేలును చూసుకొని, అటుపై ఇతరుల మేలును చూడవచ్చు.
- నీ వెప్పుడూ ఇతరులకు సహకరిస్తుంటే, నీకు నీ లక్ష్యాలు కనుమరుగౌతాయి.
- నీకు నీవే సన్నిహిత మిత్రుడివి.
- నిన్ను సంతోషపెట్టే దానిని తెలుసుకోవడం ఎంతైనా ముఖ్యం.
- నీ కలలను అనుసరించు; అవి నీకు సంతోషాన్ని కలిగిస్తాయి.
- ఇతరులను నొప్పించనంతవరకూ, నీవేం చేసినా ఫరవాలేదు.
- నీవేదైనా మంచి చేస్తున్నంత వరకు, నీ ఉద్దేశ్యాలు స్వార్థపూరితాలైనా ఫరవాలేదు.

## 2వ విభాగము

మనందరినీ ఉత్కృష్టులుగానే సృష్టించడం జరిగిం దన్నది, మన ద్వివిధ లక్ష్యానికి కేంద్రబిందువైన దృఢ విశ్వాసం. బహాఉల్లా ఇలా అంటున్నాడు:

> **"ఓ ఆత్మపుత్రా! నిన్ను సంపన్నునిగనే సృజియించితిని, నిన్ను నీవెందుకు పేదరికములోనికి దిగజార్చుకొనెదవు? నిన్ను ఉత్కృష్టునిగనే జేసితిని, నిన్ను నీవెందుకు హీనపరచుకొనెదవు? జ్ఞానసారము చేతనే నీకు జీవము నొసంగితిని, నన్ను వీడి వేరెవరినుండియో జ్ఞానప్రభాసము నాశింతువేల? ప్రేమ యనెడు మట్టినుండి నిన్ను మలచి తిని, మరి నీవితరులతో నిరతుడవగుదు వేల? నీ దృష్టిని నీదెసకు సారించు, నేను నీలోనే మహాశక్తి యుతుడనై, అధికారపరిపూర్ణితుడనై, స్వయంజీవనుడనై యుండుట నవలోకింపవచ్చును."**[5]

దిగువ ఖాళీలను పూర్తి చేయడం, ఈ ఉల్లేఖనాన్ని సమీక్షించడంలో మీకు ఉపకరిస్తుంది:

" ఓ ఆత్మపుత్రా! నిన్ను ____________________ సృజియించితిని, నిన్ను నీవెందుకు ________________లోనికి _______________? నిన్ను _______________గనే జేసితిని, నిన్ను నీవెందుకు _______________? _________________ చేతనే నీకు జీవము నొసంగితిని, ___________వీడి వేరెవరినుండియో _______________ నాశింతు వేల? _____________ మట్టినుండి నిన్ను ______________, మరి ____________ నిరతుడ_______________? నీ _______________ నీదెసకు సారించు, నేను నీలోనే __________________, __________________, __________________, ________________యుండుట నవలోకింప వచ్చును."

మన ఆత్మల ఉత్కృష్టతకు నిబద్ధులమై ఉండేందుకు గాను, మన అస్తిత్వమూలమును ఆశ్రయించి, ఆయన నుండి జ్ఞానసిద్ధికై మనం అన్వేషించాలి. దీనిని సాధించడానికి శక్తిమంతమైన మార్గాలలో - ప్రార్థన ఒకటి. దివ్యధర్మ సంరక్షకుడు షోఘీఎఫెండీ, దీనిని గురించి: ''ఆధ్యాత్మిక లక్షణాల, శక్తుల సముపార్జనలతో వ్యక్తిగత, సామాజికాభ్యుదయ సాధనే దీని ప్రధానలక్ష్యం. ముందుగా సంతృప్తి పరచవలసింది మానవాత్మను. ప్రార్థన ఈ సంతృప్తిని చక్కగా కలిగించగలదు,''[6] అని వివరించాడు.

## 3వ విభాగము

భగవంతుడు సర్వజ్ఞుడు, సకల వివేకి. ఆయన మనలను సృష్టించాడు కనుక మన మనోగతమేమిటో, మనకేది ఉత్తమమో ఆయనకు తెలుసు. ఆయనకు మన ప్రార్థనల అవసరం లేదు. మరి మనం ఎందుకు ప్రార్థిస్తున్నట్లు?

అబ్దుల్ బహా ఇలా వచిస్తున్నాడు;

> **''సమున్నత ప్రార్థనాస్థితి యందున, మానవులు కేవలము భగవంతునియెడ ప్రేమ నిమిత్తమే ప్రార్థింతురు తప్ప, ఆయనకో, నరకమునకో భీతిల్లియూ కాదు, స్వర్లోకానుగ్రహము నాశించియూ కాదు . . . ఒక మానవుడింకొకనిని ప్రేమించినప్పుడు, ఆతనికి తన పరమప్రియుని నామమును ప్రస్తావింపక యుండుట దుస్సాధ్యము. మరి యాతడు భగవంతునే ప్రేమించినపుడు, ఆయన నామమును ప్రస్తావింపక యుండుట యింకెంతటి దుర్లభము . . . ధార్మికజీవి భగవన్నామస్మరణ యందున దక్కయిక దేనియందునను ఆనందము నొందజాలడు.''[7]**

> **''ఒక మిత్రుడింకొకనిని ప్రేమించునప్పుడు, ఆ యంశము నాతనితో ననవలె ననుకొనుట సహజమే కదా? తన ప్రేమను గురించి ఆ మిత్రునికి తెలుసునని తానెటిగి యున్నను తా నావిషయము నాతనికి చెప్పవలె ననుకొనడా? . . . ఎల్లరి మనోవాంఛలను భగవంతు డెఱుగు ననుట వాస్తవమే; అయినను, భగవంతుని యెడ మానవుని ప్రేమనుండి ఉద్భవిల్లు ప్రార్థనాస్ఫూర్తి స్వతస్సిద్ధ మైనది.''[8]**

1. ఈ దిగువ వాక్యాలను పూర్తి చేయండి:

అ. ____________ ప్రార్థనా______ లో, మనం కేవలం భగవంతునియెడ ____________ నిమిత్తమే ప్రార్థిస్తాం తప్ప, ఆయనకో, ____________కో భీతిల్లీ కాదు, ____________ను ఆశించీ కాదు.

ఆ. మనం ఇంకొకరిని ____________, మన పరమప్రియుని ____________ను ప్రస్తావింపక ఉండటం____________. మరి మనం ____________నే ప్రేమించినపుడు, ____________ నామాన్ని ____________ఉండటం, ఇంకెంత ____________.

ఇ. ధార్మికజీవి __________ యందున దక్కయిక దేనియందునను __________ నొందజాలడు.

2. మనం ఎందుకు ప్రార్థిస్తాం? __________

__________

3. ''భగవన్నామస్మరణ'' అనే పదబంధానికి అర్థం ఏమిటి? __________

__________

4. ఇంకొకరిని ప్రేమించే వ్యక్తికి ఉండే బలమైన కాంక్ష ఏమిటి? __________

__________

5. ప్రార్థనాస్ఫూర్తి ఎక్కడి నుండి కలుగుతుంది? __________

__________

## 4వ విభాగము

బహాఉల్లా వెలువరించిన ఒక ప్రార్థనలో, మనమిలా పఠిస్తాం:

**''మదీయ ప్రార్థనను - నీ సౌందర్యమును నా కగుపించనీయని ముసువులను దహియించు అగ్నిని, నీ సాన్నిధ్య సాగరమునకు నడిపించు జ్యోతిని గావింపుమని . . . నిన్ను అభ్యర్థింపు చున్నాడను.''[9]**

అదే ప్రార్థనలో భగవంతుడిని మనమిలా అర్థిస్తాం:

**''ఓ నా ప్రభూ, నా ప్రార్థనను నీ సార్వభౌమత్వము విలసిల్లునంత దనుకనేను మనుగడ సాగించి, నీ లోకాంతర్గత లోకసమస్తమునను నీ ప్రస్తావము నొనరింపగల జీవజ్జలధారాయంత్రము గావింపుము.''[10]**

1. ఏ అర్థంలో ప్రార్థన అగ్ని వంటిది? దేనిని అది దహిస్తుంది? __________

__________

2. భగవంతుడిని మనకు అగుపించనీయని తెరలను కొన్నింటిని పేర్కొనండి: __________

__________

__________

3. ప్రార్థన కాంతిలా ఉండగలదా? అది మనలను ఎక్కడికి నడిపిస్తుంది? __________

4. ప్రార్థన ఒక జీవజ్జల ధారాయంత్రం కాగలదా? అది మన ఆత్మలకు ప్రసాదించే దేమిటి?________

## 5వ విభాగము

అబ్దుల్-బహా ఈ వాక్కులను చదివి, పర్యాలోచించండి:

**"అస్తిత్వప్రపంచమున ప్రార్థనకన్న మధురతమమైన దెద్దియును లేదు. మానవుడు ప్రార్థనా స్థితి యందు జీవింపవలె. ప్రార్థనాపూర్వకము, అభ్యర్థనాయుతము నగు స్థితి శుభతరస్థితి. ప్రార్థన భగవంతునితో సంభాషణము. సమున్నత సాధనయేని, సుమధురస్థితియేని భగవంతునితో సంభాషణమే దక్క వేరొండు కాదు. అది యాధ్యాత్మికతను సృష్టించి, జాగరూకతను, ఉదాత్త భావనలను కలుగజేసి, మహాలోక నవ్యాకర్షణముల నేర్పరచి, మహోత్కృష్ట జ్ఞానవివశతలను సృజియించును."[11]**

1. అస్తిత్వప్రపంచంలో మధురతమమైన స్థితి ఏమిటి? ________

2. "ప్రార్థనాస్థితి" అనే పదబంధానికి అర్థమేమిటి? ________

3. ప్రార్థన సృష్టించే, కలుగ జేసే లక్షణాలను కొన్నింటిని పేర్కొనండి : ________

4. ఈ కొన్ని విభాగాలలోనూ మీరు అధ్యయనం చేసి ఉన్న ఉల్లేఖనాలను పునస్సమీక్షించి, ప్రార్థన యొక్క స్వభావాన్ని గురించి ఐదు పదబంధాలను వ్రాయండి.

- ప్రార్థన ________
- ప్రార్థన ________
- ప్రార్థన ________

- ప్రార్థన ____________________
- ప్రార్థన ____________________

## 6వ విభాగము

బహాఉల్లా వెలువరించిన ఈ వాక్కులను చదివి, పర్యాలోచన చేయండి :

**“ఓ నా సేవకుడా, నీ వందుకొనిన దైవసూక్తులను, ఆయనకు చేరువయైన వా రాలపించిన యటుల, నీ స్వరమాధుర్యము నీ యాత్మ నుత్తేజపరచి సకలజన హృదయముల నాకట్టుకొను నటుల యాలపింపువము. భగవదావిష్కృతసూక్తుల నెవ్వడేని తన యేకాంతకక్ష్య యందున శ్రావ్యముగ పఠియించెనేని, ఆతడి ముఖతః వెలువడిన పదసౌరభములను, సర్వశక్తి యుతుని సువిస్తృత పరివ్యాపిత దూతలు సుదూరప్రాంతములకు పరివ్యాపనమొనరించి, ధార్మిక హృదయము లను స్పందింప జేయుదురు. తొలుత వాటి ప్రభావము నాతడు గ్రహి యింపకున్నను, తన్మూలమున యాతడి కనుగ్రహీతమైన కారుణ్యస్వభావము తన ప్రభావము నాతడి యాత్మపై తక్షణమో, తదుపరియో ప్రదర్శించును. విజ్ఞతకును, అధికారమునకును మూలమూర్తియైన భగవంతుని యిచ్ఛానుసార మాయన దివ్యావిష్కరణ మర్మము లివ్విధముగ నావిష్కృతములైనవి.”[12]**

1. “ఆలపింపుము” అనే మాటకు అర్థం ఏమిటి? ____________________

2. దైవసూక్తులను మనం ఎలా ఆలపించాలి? ____________________

3. “పఠియింపుము” అనే మాటకు అర్థం ఏమిటి? ____________________

4. “పరివ్యాపన మొనరించి,” అనే పదబంధానికి అర్థం ఏమిటి? ____________________

5. మన స్వరమాధుర్యం మన ఆత్మలపై చూపే ప్రభావం ఏమిటి? ____________________

6. మన స్వరమాధుర్యం ఇతరుల హృదయాలపై చూపే ప్రభావం ఏమిటి? ____________________

## 7వ విభాగము

బహాఉల్లా వెలువరించిన ఒక ప్రార్థనలోని ఈ రెండు భాగాలను మీరు కంఠస్థం చేయవచ్చును:

**"ఓ దేవా, నా దేవా! నా యాశలను, నా చేష్టలను పరిగణన సేయవలదు, విశేషించి - స్వర్గము లను, భువిని యావరించుకొనియున్న నీ యిచ్ఛను గణియింపుము. సమస్త దేశాధీశుడ వగు ఓ దేవా! నీ మహాఘననామ ప్రమాణముగ, నీవపేక్షించిన దానినే నేనపేక్షించినాడను, నీవు ప్రేమింపుచున్నదానినే ప్రేమింపుచున్నాడను."**[13]

**"నీ సామీప్యతాస్వర్గము నధిరోహింప నీకు చేఖువయైన వారి ప్రస్తుతి కైనను, నీ ద్వారకవాటము దఱిజేర సమర్పితులైన వారి హృదయ విహంగముల కైనను అందరానంతటి మహోన్నతుడ వీవు. నీవు సమస్త సద్గుణములకన్న పునీతుడవని, సకల నామములకన్న పవిత్రుడవని నేను సాక్ష్యము నిత్తును. సర్వోన్నతుడవు, సకల విఖ్యాతుడవు నగు నీవు వినా అన్యదైవతము లేదు."**[14]

## 8వ విభాగము

అబ్దుల్-బహా ఇలా చెబుతున్నాడు:

**"భగవంతుని ప్రార్థించుటయు, ఆయన సాహాయ్యము నాశించుటయు, ఆయన తోడ్పాటు నభ్యర్థించి, వేడుకొనుటయును సేవకునకు సముచితము. సేవాస్థాయి యట్లుండును, ప్రభు డిక తన పూర్ణవిజ్ఞత కనుగుణముగ, తా నాశించిన దాని నాదేశించును."**[15]

ఇంకా ఇలా వివరిస్తున్నాడాయన:

**"ఆధిపత్యమున్నది ఆత్మకు, ఆధ్యాత్మిక ప్రభావమున్నది ప్రార్థనకు. అందుకే ప్రార్థిస్తాం మనం: 'ఓ దేవా! ఈ వ్యాధితునికి స్వాస్థ్యము ని' మ్మని. బహుశః, భగవంతుడు స్పందించవచ్చు. ప్రార్థించేవా రెవరన్నది ప్రధానమా? ప్రార్థన అత్యవసరమైన దైనప్పుడు, ప్రతి సేవకుని ప్రార్థనకూ భగవంతుడు స్పందింప గలడు. అపారము, అపరిమిత మాయన కరుణ. ఆయన తన సమస్త సేవకుల ప్రార్థనలకు స్పందిస్తాడు. ఈ మొక్క ప్రార్థనకు బదులిస్తా డాయన. ఈ మొక్క ఆర్తితో : 'ఓ దేవా! నాకు వర్షము ననుగ్రహింపు', మని ప్రార్థిస్తుంది. ప్రార్థనకు భగవంతుడు స్పందిస్తాడు, మొక్క యెదుగుతుంది. భగవంతుడు యెవరికైనా ప్రత్యుత్తర మిస్తాడు."**[16]

మన అవసరాలను తీర్చమని ప్రార్థనలలో మనం భగవంతుడిని వేడుకోవడం సహజం. అలా మనం, మన ఆరోగ్యం కోసం, మన ప్రియమైన వారి ఆరోగ్యం కోసం ప్రార్థిస్తాం; మన కుటుంబాల ఆధ్యాత్మిక, భౌతిక

పురోగతికి ప్రార్థిస్తాం; మార్గదర్శనం కోసం ప్రార్థిస్తాం. శక్తిని, విశ్వాసాన్ని, సేవాపథంలో అనుగ్రహాన్ని అర్థిస్తాం. అయితే, భగవంతుడిని ప్రార్థించే క్రమంలో, జీవితంలో మన లక్ష్యం - దైవేచ్ఛతో మన ఇచ్ఛను అనుసంధానించడమే నని మనం గుర్తుంచుకోవాలి. అందుచేత, ఆయన అభీష్టం నెరవేరాలని ప్రార్థించాలి; అందుకు ఒడంబడేందుకు సిద్ధం కావాలి. అబ్దుల్-బహా వెలువరించిన ఈ వాక్కులను మీరు కంఠతః నేర్చుకున్నట్లైతే, అవి మీకు సర్వదా ఆనంద, ధైర్యప్రదాయినులుగా ఉపకరిస్తాయి:

> **''ఓయీ భగవద్దిశాముఖుడా! నీ నేత్రాలను ఇతరములగు సర్వవస్తువులకును మూసివైచి, సర్వోదారుని రాజ్యము దెసకు వాటిని వివృతమొనరించు. ఏది వలసినను నీవాయననే అర్థించు; దేని నాశించినను ఆయననుండియే ఆశించు. ఆయన ఒక్క చూపుతో నూరు వేల ఆశయముల ననుగ్రహిస్తాడు, ఒక్క దృష్టితో శతసహస్ర అసాధ్యవ్యాధులను శమింపచేస్తాడు, వీక్షణమాత్రాన ప్రతి గాయానికీ లేపనాన్ని అనుగ్రహిస్తాడు, ఒక్క శిరఃకంపంతో హృదయాలకు సంక్షోభపు సంకెలల నుండి స్వేచ్ఛను కలిగిస్తాడు. ఆయన తానొనర్చునదే యొనర్చును, మన కిక మార్గాంతర మేమున్నది? ఆయన తన అభీష్టాన్ని నెరవేర్చుకుంటాడు, తన అభిప్రీతిని నిర్దేశిస్తాడు. ఇక, వినయంతో నీ శిరస్సును వినమ్రము చేయుట, సర్వోదార్య ప్రభునిలో నీ విశ్వాసము నుంచుట నీకెంతయేని సముచితములు.''**[17]

## 9వ విభాగము

ఇప్పటి వరకూ మనం అధ్యయనం చేసిన ప్రతి అంశాన్నీ బట్టి చూడగా, దాని వలన ప్రార్థనతో భగవంతుడిని ఆశ్రయించడం ఆధ్యాత్మిక జీవితానికి అత్యం తావశ్యక మన్నది సుస్పష్టం. ఉదయం నిద్ర నుండి లేవగానే, రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు భగవంతుడిని ప్రార్థించడం ఎంత మధురంగా ఉంటుందో. ప్రతి రోజూ ప్రార్థనకు మనం వెచ్చించే సమయమూ, మనం చేసే ప్రార్థనల సంఖ్యా మన అవసరాల మీదా, మన ఆధ్యాత్మిక పిపాస మీదా ఆధారపడి ఉంటుంది. ప్రతి సందర్భంలోనూ బహాఉల్లా, బాబ్ అబ్దుల్ బహాలు వెలువరించిన అనేకానేక ప్రార్థనల నుండి ఎంచుకోగలం. అయితే బహాఉల్లా మూడు దైనందిన అనివార్య ప్రార్థనలను కూడా వెలువరించాడు. షోఘి ఎఫెండీ ఇలా వివరిస్తున్నాడు:

> **''అనివార్య ప్రార్థనలు లెక్కకు మూడు. ప్రతి ఇరవై నాలుగు గంటలకొకసారి మధ్యాహ్న సమయంలో పఠించవలసిన లఘు అనివార్య ప్రార్థన ఏకవాక్య సమన్వితం. 'తాను దక్క వేరొండు దైవము లేడనుటకు భగవంతుడే సాక్షి,' అంటూ ఆరంభమయ్యే మధ్యమ అనివార్య ప్రార్థనను రోజులో మూడు పర్యాయాలు - ఉదయ, మధ్యాహ్న, సాయం సమయాలలో - పఠించాలి. ఈ ప్రార్థనను అనసరించి కొన్ని భౌతిక, శారీరక విన్యాసాలుంటాయి ఇక, ఈ మూడింటిలోను అత్యంత విస్తృతమైన సుదీర్ఘ అనివార్య ప్రార్థనను ప్రతి ఇరవై నాలుగు గంటల కొకసారి, మనకు ఎప్పుడు పఠించాలనిపిస్తే అప్పుడు పఠించవచ్చు.''**
>
> **''ఈ మూడు ప్రార్థనలలో దేనినైనా సరే ఎంచుకుని పఠించే పరిపూర్ణ స్వేచ్ఛ విశ్వాసికి ఉన్నది.**

**అయితే, వాటిలో దేనినైనా సరే, దానికి అనుసంధానమై ఉన్న నిర్దిష్ట సూచనల ప్రకారం చేయడం తప్పని సరి.''[18]**

ఇంకా ఆయన ఏం చెబుతున్నాడంటే:

**''బాధానివారణ ప్రార్థన, అహమద్ ఫలకం వంటి మరికొన్ని ప్రత్యేక ప్రార్థనలతో పాటుగా ఈ అనివార్య ప్రార్థనలకు సైతం బహాఉల్లా విశేషశక్తినీ, ప్రాధాన్యతనూ అనుగ్రహించడం జరిగింది. కనుక, వాటిని ఆ విధంగానే పరిగణించాలి. విశ్వాసులు వాటిని - వాటిద్వారా తాము భగవం తునితో మరింత సన్నిహిత మనోభాషణంలోకి ప్రవేశించి, ఆయన ధార్మికనియమాలతోనూ, ఉపదేశాలతోనూ గుర్తింపును పొంద గలమన్న సుస్థిర విశ్వాసంతోను, నమ్మికతోనూ పఠిం చాలి.''[19]**

బహాఉల్లా వెలువరించిన అనివార్య ప్రార్థనలు మూడింటినీ వ్యక్తిగతంగానే చేయడం జరుగుతుంది. ఏదో సాంప్రదాయంలో మాదిరిగా - సాముహికంగా చేసే దైనందిన అనివార్య ప్రార్థన అంటూ ఏదీ బహాయి దివ్యధర్మంలో లేదు. దివంగతుల కోసం చేసే ప్రార్థన మాత్రమే బహాయీ శాసనం విధించిన ఏకైక సామూహిక ప్రార్థన, ఖననానికి ముందుగా, ఆ సమయంలో అక్కడ ఉపస్థితులైన వారిలో ఒకరు దానిని పఠిస్తూ ఉండగా, మిగతావారంతా, మౌనంగా నిలిచి ఉంటారు.

1. ''అనివార్య'' అనే పదానికి అర్థం ఏమిటి? ______________________________

______________________________________________

2. బహాఉల్లా ఎన్ని అనివార్య ప్రార్థనలను వెలువరించడం జరిగింది? ________________

______________________________________________

3. మనం ప్రతి రోజూ మూడు ప్రార్థనలనూ చేయవలసిందేనా? ________________

4. మనం సుదీర్ఘ అనివార్య ప్రార్థనను ఎంచుకున్నట్లైతే, దానిని ప్రతి రోజూ ఎన్ని సార్లు చేయవలసి ఉంటుంది?

______________________________________________

5. మధ్యమ అనివార్య ప్రార్థనను ఎంచుకున్నట్లైతే, ఎన్ని సార్లు చేయవలసి ఉంటుంది? __________

6. లఘు అనివార్య ప్రార్థనను ఎంచుకున్నట్లైతే, ఎన్ని సార్లు చేయాలి? ________________

7. విశేషశక్తితో కూడిన ప్రార్థనలను కొన్నింటిని పేర్కొనండి. ______________________

______________________________________________

______________________________________________

8. మీరు ఇంతవరకూ ఈ ప్రార్థనను కంఠస్థం చేసి ఉండకపోతే, ఇప్పుడు చేయండి:

**''ఓ దేవా ! నిన్నరయుటకు, నిన్నారాధించుటకు నన్ను సృజియించితివందుకు నేనే సాక్షి. నీ శక్తి కిని, నా యశక్తతకును, నీ కలిమికిని, నా లేమికిని సాక్ష్యము నిత్తు నీక్షణాన.**

**''ఆపత్సహాయకుడవు, స్వయమాధారుడవు అయిన నీవు తప్ప అన్యదైవము లేదు.''** [20]

9. ఈ ప్రార్థనలో మనం దేనికి సాక్ష్యాన్ని వహిస్తున్నాం? ________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

## 10వ విభాగము

అనివార్య ప్రార్థనా శాసనానికి విధేయతను వహించడం ద్వారా మనం అందుకునే ఆశీస్సులకూ, అన్య ప్రార్థనలను వ్యక్తిగతంగా చేయడం ద్వారా మనం పొందే ఆధ్యాత్మిక పరిపోషణకూ తోడుగా, చిన్న, పెద్ద సమావేశా లలో ఆలపించబడే ప్రార్థనలను ఆలకించినప్పుడు మన ఆత్మలు ఉత్తేజితాలౌతాయని మనం గుర్తుంచుకోవాలి. బహాఉల్లా ఇలా ప్రవచిస్తున్నాడు:

**''మీరు సంఘటితముగ సమావేశమై కరుణాన్వితుని యావిష్కృత సూక్తులను మహదానందము నను, మైత్రీభావముననను బఠియింపుడు. అట్లొనరించుటచే యథార్థజ్ఞానద్వారములు మీ యంతరంగములకు తెఱిపిడి వడుటను మీ రనుభూతి చెందుదురు. మీ యాత్మలకు స్థైర్యము చేకూరును, మీ హృదయములు జ్యోతిర్మయములును, ఆనందప్రపూరితములును నగుటను మీ రనుభూతి చెందుదురు.''**[21]

ప్రపంచవ్యాప్తంగా, మిత్రులూ, పొరుగువారూ ఏకస్థులై భగవంతునితో మనోభాషణ గావించేందుకై సమావేశమయ్యే ఆధ్యాత్మిక/భక్తి సమావేశాలు వేలసంఖ్యలో జరుగుతున్నాయని తెలిసి మనమంతా మహదానం దానికి లోనౌతాం. విశ్వన్యాయ మందిరం ఇలా వ్రాయడం జరిగింది:

**''ఆధ్యాత్మిక సమావేశాలనేవి - ఏ వ్యక్తి అయినా ప్రవేశించి, దివ్యపరిమళాలను ఆఘ్రాణించి, ప్రార్థనామాధుర్యాన్ని ఆస్వాదించి, సృజనాత్మక వచనాన్ని ధ్యానించి, స్ఫూర్తి అనబడే రెక్కలపైకి సముద్ధరింప బడి, పరమప్రియునితో పరిభాషించ గలిగే సందర్భాలు. ప్రత్యేకించి అటువంటి సమయాల్లో సహజంగా చోటు చేసుకునేవీ, ఆధ్యాత్మికంగా మహోన్నతి నొందినవీ, 'మానవ హృదయనగరి' తెరువబడేవీ - అయిన చర్చలలో మైత్రికీ, ఉమ్మడి కార్యక్రమానికీ సంబంధిం చిన భావనలు ఉత్పన్నం కాబడతాయి.''**[22]

మనం ప్రార్థనాభావంతో ప్రేరితుల మైనప్పుడు, మన మనస్సులను ప్రాపంచిక విషయాల నుండి ప్రక్షాళన గావించేందుకై క్షణకాలం పాటు మౌనంగా నిరీక్షిస్తాం. ప్రార్థించేటప్పుడు, మనం మన ఆలోచనలను భగవంతుని

మీద కేంద్రీకరిస్తాం. ప్రార్థనలను ఆలపించిన అనంతరం, కొంతసేపు మౌనంగా ఉంటాం; వెంటనే వేరొక పనికి ఉపక్రమించం. ఏ సమావేశంలోనైనా, ఇతరులు ఆలపించే ప్రార్థనలను ఆలకించే సమయంలో సైతం మనం చేసేది అదే. అటువంటి సందర్భాలలో, ఆయా వచనాలను శ్రద్ధగా అనుసరిస్తూ, వాటిని ఆలపిస్తున్నది మనమే నన్నట్లుగా, ప్రార్థనాపూర్వక వైఖరిని కొనసాగిస్తాం.

1. భగవద్వచనములను ఆలపిస్తున్నప్పుడు మనం ఎటువంటి స్ఫూర్తితో సమావేశం కావాలి? ____________

______________________________________________

______________________________________________

2. భగవద్వచనములను ఆలపించేందుకై మనం సునం ఏర్పరచుకునే సమావేశం యొక్క ప్రభావం ఎలా ఉంటుంది? ______________________________________________

______________________________________________

______________________________________________

3. ఆధ్యాత్మిక /భక్తి సమావేశాలు ఏ వ్యక్తి అయినా

- _______________,
- ______________________________,
- ______________________________,
- ______________________________,
- ______________________________________________,
- ______________________________సందర్భాలు.

4. ఆధ్యాత్మిక /భక్తి సమావేశాలలో ఎటువంటి భావనలు కలుగుతాయి? ______________________

______________________________________________

5. ఆ సమావేశాలలో సహజంగానే చోటుచేసుకునే ఉత్తేజకర ఆధ్యాత్మిక సంభాషణల ప్రభావం ఎలా ఉంటుంది? ______________________________________________

______________________________________________

6. ఏకాంతంగా ప్రార్థన చేసుకుంటున్నప్పుడైనా, ఒక సమావేశంలో ప్రార్థన జరుగుతున్నప్పుడైనా మనం ప్రదర్శించవలసిన గౌరవపూర్వక వైఖరిని గురించి కొన్ని మాటలను వ్రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 11వ విభాగము

ఈ పుస్తకం యొక్క మొదటి భాగం అనుదినమూ దివ్యలేఖన గ్రంథభాగాలను పఠించి, వాటి భావాన్ని గురించి పర్యాలోచించే అలవాటుపై కేంద్రీకృతమై ఉంది. ఇందులో మీరు - ప్రార్థన ప్రాధాన్యతను సమీక్షించారు; తత్పర్యవసానంగా, అనుదినమూ ప్రార్థించే అలవాటును పటిష్టపరచుకున్నారు. ఇంతకు ముందటి విభాగము సామాజిక ఆరాధనను మీ దృష్టికి తీసుకువచ్చింది. ఇంత వరకూ మీరు అధ్యయనం చేసినదంతా, మీకు ఇష్టమైతే, సేవాపథంలో తొలి కార్యక్రమమైన ''ఆధ్యాత్మిక/భక్తి సమావేశానికి ''ఆతిథ్యానిచ్చేలా మిమ్మల్ని సంసిద్ధం చేసింది.

తొలి అడుగుగా, మీరు కొన్ని ప్రార్థనలను కంఠస్థం చేసి, వాటిని కొందరు మిత్రులతో పంచుకునే అవకాశాన్ని కల్పించుకోవాలని భావించుకోవచ్చు. అదే సమయంలో, మీ సమాజములో జరిగే ఏదైనా ఆధ్యాత్మిక/భక్తి సమావేశం ఒక దానికి హాజరై, ఔత్సాహిక ప్రోత్సాహకునిగా పరిగణింప బడేలా చూసుకోవాలి. కాలక్రమంలో, ప్రార్థనా, సాహచర్యాల నిమిత్తమై క్రమం తప్పకుండా సమావేశమయ్యేందుకు మీరు మీ స్నేహితులను, కుటుంబసభ్యులను, ఇరుగు పొరుగును ఆహ్వానించవచ్చు. ఈ శిక్షణాక్రమములో పాల్గొనే ఇద్దరు ముగ్గురు సహయోగులు కలిసి అటువంటి ఆధ్యాత్మిక/భక్తి సమావేశం ఒక దానిని ఆరంభిచడం అసాధారణమేమీ కాదు.

మీరు ఊహిస్తున్నట్లు, ఆధ్యాత్మిక/భక్తి సమావేశాన్ని ఎలా నిర్వహించాలన్న దానికి, ఎటువంటి నిర్దిష్ట సూత్రాలూ లేవు. అయితే, స్పష్టంగా చెప్పాలంటే, అది మాత్రం - ఒక విశిష్ట ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రార్థనలను అర్పించే, దివ్యలేఖన భాగాలను పఠించే, ఉత్తేజకర సంభాషణలు చోటుచేసుకునే మిత్రసమాగమం. ఆధ్యాత్మిక/ భక్తి సమావేశాలకు అతిథ్యాన్నివ్వడమనే నేపథ్యంలో, మీరు ఇక్కడ ఉన్న భావనలను గుఱించి కొన్ని మాటలను చెప్పగలరా?

ప్రేమ పూర్వకంగా, సాదరంగా ఆహ్వానించడం______________________________

సానుకూల వాతావరణాన్ని కల్పించడం______________________________

గౌరవభావపూర్వక వాతావరణాన్ని కొనసాగించడం______________________________

ఆహ్లాదపూరిత సాహచర్యానికి దోహదం చేయడం

ఉత్తేజకరమైన ఆధ్యాత్మిక సంభాషణను ప్రోత్సహించడం

## ప్రస్తావిత గ్రంథాలు


1. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2020, 43, [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh* (Wilmette: Bahá'í Publishing Trust, 1983, 2017 printing), XLIII, par. 4, p. 105.]

2. Bahá'u'lláh, in *Trustworthiness: A Compilation of Extracts from the Bahá'í Writings,* compiled by the Research Department of the Universal House of Justice (London: Bahá'í Publishing Trust, 1987), no. 21, p. 5.

3. *The Call of the Divine Beloved: Selected Mystical Works of Bahá'u'lláh* (Haifa: Bahá'í World Centre, 2018), no. 2.43, p. 31.

4. From a talk given on 5 May 1912, published in *The Promulgation of Universal Peace: Talks Delivered by 'Abdu'l-Bahá during His Visit to the United States and Canada in 1912* (Wilmette: Bahá'í Publishing, 2012) p. 127.

5. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2018, అరబ్బీ # 13 [Bahá'u'lláh, *The Hidden Words* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2012 printing), Arabi no. 13, pp. 6-7]

6. From a letter dated 8 December 1935 written on behalf of Shoghi Effendi, published in *Prayer and Devotional Life: A Compilation of Extracts from the Writings of Bahá'u'lláh, the Báb, and 'Abdu'l Bahá and Letters of Shoghi Effendi and the Univesal House of Justice*, compiled by the Research Department of the Universal House of Justice (Wilmette: Bahá'í Publishing, 2019) no. 71, p. 31

7. Words of 'Abdu'l-Bahá, cited by J. E. Esslemont, *Bahá'u'lláh,and the New Era: An Introduction to the Bahá'í Faith* (Wilmette: Bahá'í Publishing, 2006, 2017 printing), p. 106.

8. Ibid.

9. Bahá'u'lláh, *in Bahá'í Prayers: A Selection of Prayers Revealed by Bahá'u'lláh, the Báb, and 'Abdu'l Bahá* (Wilmette: Bahá'í Publishing Trust, 2002, 2017 printing), pp. 7-8.

10. Ibid., p. 9.

11. Words of 'Abdu'l-Bahá, cited in *Star of the West. vp;/8, no. 4 (17 May 1917)*, p. 41.

12. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #132 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXXVI, par. 2, p. 334. (also in *Bahá'í Prayers,* p. iii)]

13. Bahá'u'lláh, *in Bahá'í Prayers,* pp. 8-9.

14. Bahá'u'lláh, *in Bahá'í Prayers,* p. 12.

15. 'Abdu'l-Bahá, in *Prayer and Devotional Life*, no. 24, p. 7.

16. From a talk given by 'Abdu'l-Bahá' on 5 August 1912, published in *The Promulgation of Universal Peace,* p. 345.

17. *Selections from the Writings of 'Abdu'l-Bahá* (Wilmette: Bahá'í Publishing, 2015 printing), no. 22.1, pp. 75-76.

18. From a letter dated 10 January 1936 written on behalf of Shoghi Effendi, published in *Prayer and Devotional Life*, no. 61, p. 25.

19. From a letter dated 10 January 1936 written on behalf of Shoghi Effendi, quoted in *Bahá'í Prayers,* p. 301.

20. Bahá'u'lláh, *in Bahá'í Prayers,* p. 4.

21. Bahá'u'lláh, in *Prayer and Devotional Life,* no. 68, p. 29.

22. From a message dated 29 December 2015, published in Framework for Action: Selected Messages of the Universal House of Justice and Supplementary Material, 2006-2016 (West Palm Beach: Palabra Publications, 2017), no. 35-49, p. 232.



# జీవితము - మరణము

### ఉద్దేశ్యం

జీవితమంటే ఈ ప్రాపంచిక పరిణామాలూ,
అవకాశాలూ మాత్రమే కాదనీ, దాని నిజమైన ప్రాధాన్యత
ఆత్మాభివృద్ధిలోనే ఉందనీ గ్రహించడం.

## 1వ విభాగము

దేహమునకు భౌతిక ప్రపంచానికి అతీతమైనది ఆత్మ. ఆయన ఒకనొక భాషణములో అబ్దుల్-బహా ఇలా వివరించాడు:

> **"ఈ భౌతిక దేహములు అణు సంయోగములు; ఈ అణువులు విడిపోనారంభింపగనే, క్రుళ్ళి పోవడం మొదలవుతుంది. అపుడు మత్యు వనునది వస్తుంది. . .**
>
> **"ఆత్మ అందుకు భిన్నముగా నుండును. ఆత్మధాతు సంయోగము కాదు. అది అణు నిర్మితము కాదు. అదోక యవిభాజ్య పదార్థమూలము కావున నది యమరము. అదంతయు భౌతిక సృష్ట్యేతరము. అది శాశ్వతము."[1]**

1. "సంయోగము" అనగా అర్థమేమి? ____________________

2. భౌతిక దేహమువలె ఆత్మలు వివిధ ధాతు సంయోగములా? ____________________

3. మానవాత్మ ఒక భౌతిక అస్తిత్వమా? ____________________

## 2వ విభాగము

దివ్యధర్మ సంరక్షకుని తరపున వ్రాసిన లేఖ ఒకటిట్లు తెలియజేయును. "మానవాత్మ గర్భధారణతో అస్థిత్వములోకి వస్తుంది"[2]. గర్భధారణ విషయములో తలెత్తిన ప్రశ్నకు సమాధానముగా విశ్వన్యాయమందిరము వారు ఇట్లు బదులిచ్చిరి:

> **"గర్భధారణగా వర్ణించిన దాని జీవసంబంధమైన కాలము, సందర్భ లక్షణమును సంక్షేపముగా నిర్వచించునట్టిదేదియును బహాయి లేఖనముల యందు కానరాలేదు. ఆ పదము వైద్య పరిభాషలో కూడా అస్పష్టముగానే కన్పడుచున్నది. అది వాస్తవానికి ఫలదీకరణము/పిండోత్పత్తి అను పదముతో ఏకీభవిస్తుందని యొక భావన. అది ఫలదీకరణము/పిండోత్పత్తి ప్రతిస్థాపన/అమరిక ననుసరించి సంభవించి గర్భముతోడ ప్రారంభమవుతుందనేది మరొకటి. అవ్విధముగా భౌతిక దేహముతో ఆత్మ ఎప్పుడు సహవర్తి/సవగమము యవుతుందో తెలియడం దుర్లభము, అట్టి ప్రశ్నలు ఆధ్యాత్మిక ప్రపంచ మర్మమునకు, ఆత్మ స్వభావమునకే సంబంధించినవైనందున మానవ తలంపునకు పరిశోధనకు అందని అపరిష్కృతాలు కావచ్చును."[3]**

1. మానవ ఆత్మ అస్తిత్వములోకి ఎపుడు వస్తుంది? ____________________

____________________

2. గర్భధారణ అను పదము జీవసంబంధమైన కాలమును సంక్షేపముగా వివరించునా? ____________

## 3వ విభాగము

ఆత్మ శరీరముల సంయోగము భౌతికమైనది కాదు; ఆత్మ శరీరములోకి ప్రవేశింపడమో, వీడి పోవడమో, భౌతికస్థనము నాక్రమించుటయో చేయదు. దేహము, ఆత్మల సహవాసము కాంతికి, తనను ప్రతిబింబించే దర్పణముతో వుండునటువంటిది. దర్పణములో కనిపించే కాంతి దానిలోపల వుండదు. ఆ విధముగానే ఆత్మ శరీరములోపల వుండదు అబ్దుల్-బహా ఇలా ప్రస్తావిస్తాడు:

> **"చిదాత్మ లేదా మానవాత్మ, ఈ దేహముతో సమన్వయ సంబంధము/అవినాభావ సంబంధము కలిగియుండదు. అనగా అది అందులోకి ప్రవేశింపదు; సంశ్లేష ప్రవేశములు దేహముల లక్షణములు కాగా చిదాత్మ వీటన్నిటికి అతీతమై పావనమైనది. అది ఈ దేహ ప్రవేశమెప్పుడూ చేయదు. దానిని పరిత్యజించిన మీదటా దానికి మరొక అవాస మవసరమా, కాదు కాయమునకు ఆత్మకు గల సంబంధము ఈ దీపము దర్పణములకు మధ్యగల సంబంధము వంటిదే. దర్పణమునకు మెరుగుపెట్టి ప్రక్షాళిస్తే దీపకాంతి యగుపించునందులో, మరి దర్పణము పగిలినా, ధూళిచేత మసకబారినా కాంతి కనిపింపకుండును."[4]**

1. దిగువ వాక్యాలలోని ఖాళీలను పూరింపుడు.

   అ. చిదాత్మ లేదా ________________ఈ దేహముతో ________________సంబంధము కల్గియుండదు.

   ఆ. చిదాత్మ లేదా ______________________________ దేహ ప్రవేశమెప్పుడూ చేయదు. సంశ్లేష ప్రవేశములు ______________ కాగా______________________________ చిదాత్మ ________________________________________________________

   ఇ. చిదాత్మ దేహములోకి ఎపుడూ ______________________________దానిని పరిత్యజించిన మీదట దానికి మరొక ______________________________________________

   ఈ. కాయమునకు ఆత్మకు గల సంబంధము ______________________________ ______________________________లకు మధ్య గల సంబంధము వంటిదే.

   ఉ. దర్పణమునకు మెరుగుపెట్టి ప్రక్షాళిస్తే________________________అగుపించనందులో.

   ఊ. మరి దర్పణము పగిలినా, ధూళిచేత మసక బారినా ______________________________

2. మనమింతవరకు అధ్యయనం చేసిన దాని ఆధారంగా దిగువ నీయబడినవి సత్యమేనా? నిర్ణయింపుడు.

   _____ ఆత్మ భౌతిక ప్రపంచానికి చెందినది కాదు.

   _____ ఆత్మ దేహము లోపల వుండును

______ ఆత్మకు యజమాని దేహమే.

______ ఆత్మ అమరము.

______ పిండములో ఆత్మ జతగూడటంతో అతడు లేదా ఆమె జీవితం మొదలవుతుంది.

______ ఒక వ్యక్తి ఈ ప్రపంచములో జన్మించుటతోడనే జీవితం మొదలవుతుంది.

______ మరణాంతరము మనిషి భౌతిక మనుగడ కొనసాగుతుంది.

3. ఆత్మ దేహముల మధ్య సంబంధమును వివరించుటకై కాంతి, దర్పణముల ప్రతీక నుపయోగింపుము.

____________________________________________________________

____________________________________________________________

____________________________________________________________

____________________________________________________________

____________________________________________________________

## 4వ విభాగము

ఆత్మకు మూలం భగవంతుని ఆధ్యాత్మిక లోకాలలో ఉంది. అది జీవపదార్థం కన్నా, భౌతికప్రపంచం కన్నా ఉదాత్తమైనది. ఆత్మకూ, శరీరానికీ - ఈ రెండూ కలిసే మానవుడు రూపుదిద్దుకున్నాడు కదా - మధ్య ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఈ అనుబంధం ఐహిక జీవితం కొనసాగినంత కాలం మాత్రమే నిలిచి ఉంటుంది. ఇది ముగిసిపోగానే దేని మూలస్థానానికి అది - అంటే శరీరం ధూళి ప్రపంచానికీ, ఆత్మ భగవంతుని ఆధ్యాత్మిక ప్రపంచాలకూ - మరలిపోతుంది. వాటి మధ్య సహవాసము సమాప్తమవుతుందో..... అక్కడ అది పురోగమనాన్ని కొనసాగిస్తుంది. అబ్దుల్-బహా ఇలా అభివ్యక్తం చేస్తాడు;

**''మానవాత్మకారంభమేకాని అంతములేదు: అది శాశ్వతముగా యుండును.''**[5]

ఒకానొక భాషణములో ఆయన ఇలా స్పష్టీకరిస్తాడు

**''ఆత్మకు దేహము అవసరంలేదు కాని కాయమునకు ఆత్మకావలయును లేనిచో అది మనజాలదు. ఆత్మ శరీరము లేకుండ జీవింపగలదు. కాని ఆత్మలేకున్నచో మేను మరణించును.''**[6]

మరి దివ్యధర్మ సంరక్షకుడు ఇలా వివరిస్తాడు.

**''మానవుని ఆత్మకు సంబంధించి, బహాయి లేఖనముల ననుసరించి భ్రూణోత్పత్తి తోడనే మానవాత్మ ఆరంభమై, వృద్ధినొందుచు దేహము నుండి దాని విడుదల తర్వాత అనంతాస్థిత్వ దశలను దాటుతుంది. ఆవిధంగా దాని పురోగతి అనంతము.''**[7]

1. పై ఉల్లేఖనముల దృష్ట్యా దిగువ ప్రశ్నలకు సమాధానములివ్వండి.

అ. దేహమునకు ఆత్మ అవసరమా? ______________________

ఆ. ఆత్మకు దేహము కావలయునా? ______________________

ఇ. మనం మరణించడంతో శరీరానికీ, ఆత్మకూ మధ్య ఉండే అనుబంధానికి ఏమౌతుంది?

______________________

______________________

ఈ. మరణాంతరము ఆత్మ ఏమవుతుంది? ______________________

______________________

______________________

ఉ. ఆత్మ ఎంతకాలం పాటు పురోగమనాన్ని కొనసాగిస్తుంది? ______________________

______________________

ఊ. జీవితం ఎప్పుడు ముగిసిపోతుంది? ______________________

______________________

______________________

2. ఈ విభాగాల్లో మనం చదివిన వాటిలో ఏవి, ఇక్కడున్న వాటితో ఏకీభవిస్తున్నాయి?

______ మరణమంటే ఒక శిక్ష.

______ ఆత్మకూ, శరీరానికీ మధ్య ఉండే సంబంధం, ఐహికజీవితం సాగినంతకాలం మాత్రమే నిలిచి ఉంటుంది.

______ దేహమునకు శాశ్వత పురోగమన యోగ్యతకలదు.

______ ఆత్మ శాశ్వత పురోగమనాన్ని కొనసాగిస్తుంది.

______ మరణమంటే జీవితానికి ముగింపు.

______ మన ఆత్మల పునరుత్థానమునకై ఒక తీర్మాన దినముండును.

______ మరణంతో ఆత్మకు, ఈ ప్రపంచంలో లభించి ఉన్నదానికన్నా ఎక్కువ స్వేచ్ఛ లభ్యమౌతుంది.

______ మరణంతో జీవితం ముగిసిపోతుంది.

______ మరణానికి మనం భయపడాలి.

______ ఆత్మకు ఆహారం వస్త్రములు, విశ్రాంతి, వినోదములు కావలెను.

______ శరీరము శ్రమించినపుడు ఆత్మ అలసిపోవును.

______ శరీరమునకు కల్గు అనారోగ్యము, బలహీనతలు ఆత్మను అంటవు.

______ మనిషికి మరణాంతరము గూడా అవసరాలు వుంటాయి.

## 5వ విభాగము

ఆత్మ భౌతిక స్థానము నాక్రమింపదని, భౌతిక జీవులవలె ప్రకృతి నియమాల ననుసరింపదని గ్రహించి నాము. శారీరక కారకముతో ఆత్మ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుంది, కానీ ఆత్మ తన శక్తిని వ్యక్తం చేయుట కిదే ఏకైక సాధనము కాదు.

బహాఉల్లా ఇలా ఉద్ఘోషిస్తాడు:

**"నిర్గమన తిరోగమనముల కన్నింటికన్నను మానవాత్మ యుదాత్తమైనదని నిశ్చయముగ వచియింతును. నిశ్చల మైనను పైకెగయునది; చలియించుచున్నను నిశ్చలమది."[8]**

మరియు అబ్దుల్-బహా మనకిట్లు ప్రవచింపును:

**"మానవాత్మ ప్రభావానుభూతుల నొందు విధములు రెండు అని తెలియుడు, అనగా మానవాత్మ నిర్వాహణ అవగాహన రెండు విధములుగా కలిగియుండును. శారీరక ఉపకరణావయవముల ధ్యానము చేత ఒక విధానము. ఆ విధముగా అది కన్నులచే వీక్షించి, చెవులచే ఆలకించి జిహ్వ చేత వచించును. . . .**

**"శారీరక ఉపకరణావయవముల రహితంగా ఆత్మ యొనర్చెడి ప్రభావ (శీల) కార్యగతియే మరో విధానము."[9]**

1. దిగువ వాక్యములలోని ఖాళీలను పూరింపుడు.

   అ. మానవాత్మ సకల ____________________ ____________________

   ఆ. అది____________________ అయినను అది ____________________

   ఇ. అది ____________________అయినను అది ____________________

2. ఈ ప్రపంచములో మానవాత్మ ప్రభావానుభూతుల నొందు రెండు విధములను వివరింపుడు

   ________________________________________________________

   ________________________________________________________

   ________________________________________________________

   ________________________________________________________

3. శారీరోపకరణముల రహితముగా ఆత్మ చేసెడి ప్రభావ కార్యగతులకు ఉదాహరణల నివ్వగలరా?

   ________________________________________________________

   ________________________________________________________

## 6వ విభాగము

గత విభాగాలలోని వితర్కముల దృష్ట్యా, ఇపుడీ దిగువ నీయబడిన బహాఉల్లా లేఖన గ్రంథభాగమును పఠింపుడు:

> **''మానవుని యాత్మ మహోత్కృష్టమైనదనియూ, అది సమస్త దైహిక, మానసికదౌర్బల్యరహిత మనియూ నెఱుగుము. వ్యాధిగ్రస్తుడు బలహీన లక్షణము లను ప్రదర్శించుటయనునది, ఆతడి యాత్మకును శరీరమునకును మధ్యన నెలకొను ప్రతిబంధకములవలననే; ఏలయన, ఆత్మ - దైహికరుగ్మతా ప్రభావిత కాదు. దీపకాంతిని పరికింపుము. ఏ బాహ్యావస్తువు తన ప్రకాశము నవరోధించి నను, తరగని శక్తితో దీపము ప్రకాశింపుచునేయుండును. అవ్విధముగనే, మానవ దేహమును బాధించు ప్రతి రుగ్మతయూ, ఆత్మను తన సహజ శక్తిసామర్థ్యము లను ప్రదర్శింప నీయక నిరోధించు ప్రతిబంధకమే. అయిననూ, దేహమును వీడునపు డది, భూమిపైగల యే శక్తియూ సాటిరాజాలనంతటి యుత్కృష్టతను ప్రదర్శించి, ప్రభావమును కనపరచును. స్వచ్ఛమును, నిర్మలమును, పవిత్రీ కృతమును నగు ప్రతి యాత్మయూ, అద్భుత శక్త్యను గ్రహీతయై మహదానంద పరవశయగును. ''[10]**

1. దైహిక మానసిక దౌర్బల్యములచేత ప్రభావితము గాకుండులను మరియు అది శరీరము నుండి విడివడునపుడు ప్రదర్శనమవునట్టి దానిని మీ స్వంతమాటలలో వివరింపుము.

2. మన భౌతికదేహాల మరణానంతరం మన వ్యక్తిత్వాన్ని కొనసాగించగలమా? ____________________

## 7వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రవచిస్తున్నాడు:

**"ఇప్పు డికమానవుని యాత్మకును, మరణానంతరము దాని మనుగడకును సంబంధించిన నీ ప్రశ్నమును గురించి. శరీరముతో తన వియోగానంతర మది, తాను భగవత్సాన్నిధ్యము నొందునంత వరకు యుగముల, శతాబ్దుల పరిభ్రమణములైనను, యీ ప్రాపంచికపరివర్తనము లైనను, అవకాశము లైనను మార్పును చెందింపలేనట్టి స్థితిలో పురోగమనమును సాగింపుచునే యుండునని సత్యవాక్కుగ నెఱుగుము. భగవంతుని దివ్యసామ్రాజ్యము, ఆయన సార్వ భౌమత్వము, ఆయన మహత్తు, ఆయన యధికారము నెలకొనియున్న పర్యంత మది పరిఢ విల్లును. అది భగవంతుని సంకేతములను, లక్షణములను ప్రదర్శన మొనరించును; ఆయన దాక్షి ణ్యానుగ్రహముల నభివ్యక్తము చేయును."**[11]

1. ఆత్మ ఎంతకాలంపాటు పురోగమనాన్ని సాగిస్తుంది? ____________________

____________________________________________

2. భగవత్సాన్నిధ్యము వైపుకు ఆత్మ ఏస్థితిలో తన గమనాన్ని కొనసాగించును?

____________________________________________

____________________________________________

____________________________________________

3. ఆ స్థితిలో ఆత్మ ప్రదర్శించే కొన్ని లక్షణాలు చిహ్నములు ఏవి? ____________________

____________________________________________

____________________________________________

4. గత విభాగాలలోని వితర్కముల దృష్ట్యా, ఇపుడి దిగువ నీయబడిన బహాఉల్లా లేఖన గ్రంథభాగమును పఠింపుడు:

_____ భగవంతుని దివ్యసామ్రాజ్యం శాశ్వతంగా పరిఢవిల్లుతుంది.

_____ దైవలక్షణాలను ప్రదర్శించగల సామర్థ్యం ఆత్మకు ఉంది.

_____ విగతులైన వారి కొఱకు మనం చేసే ప్రార్థనలు వారి ఆత్మల పురోగతిని ప్రభావితం చేయలేవు.

_____ ఆత్మ ఎప్పుడూ తన ఉనికిని కోల్పోదు.

## 8వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

**"నిర్మలముగ, నిష్కల్మషముగ నుంచబడెనేని, వినునట్టి ప్రతి శ్రవస్సును: 'నిక్కముగ, మేము భగవంతుని సంబంధీకులము, ఆయన చెంతకు తిరోగమింపుచుంటి,' మను పవిత్రవాక్కులం బలుకు స్వరమును సర్వకాలముల యందునను, సమస్తదిశలనుండియును శ్రద్ధగ నాలించునని తెలియుము. మానవుని భౌతిక మరణ, తిరోగమన మర్మములు బహిర్గతములు కాలేదు; . . .**

**"ఆత్మవిశ్వాసముగల ప్రతి విశ్వాసికిని, మృత్యువు సునిశ్చయముగ జీవన కలశమునే యందిం చును. అది యానందమునిచ్చును; ఆహ్లాదవాహకమది. అమరజీవనపురస్కృతి నది బహూక రించును.**

**"నిజైకదైవము——సమున్నత మాయన వైభవము——ను గుఱుతించుట యను మానవుని యైహిక జీవనఫలమును రుచిజూచిన వారి యాముష్మిక జీవితము, మేము వర్ణింపజాలనిది. తత్సంబం ధిత జ్ఞానమున్నది సమస్త లోకాధీశు డైన భగవంతునితోనే."[12]**

**"ఓ పరమోన్నతుని పుత్రుడా! నీకు మృత్యువును సంతోషవార్తావహుని గావిం చితిని. మరి, దుఃఖింతువేల? కాంతి తన ప్రభను నీపై ప్రసరించునటు లొనరించితిని. మరి, దానినుండి వైదొలగి, తెరమఱుగున దాగెదవేల?"[13]**

1. ఇక్కడున్న వ్యాఖ్యలలో ఏవి నిజం?

_____ మానవుని ఆత్మ భగవంతుని వద్ద నుండి వచ్చి, తిరిగి ఆయన వద్దకే మరలిపోతుంది.

_____ మరణానంతర జీవితజ్ఞానం అంతా భగవంతునికే ఉంది.

_____ నిజమైన విశ్వాసికి మరణమే జీవితం.

_____ మరణము సంతోషవార్తావహుడు

_____ మరణమర్మములనందరు యెఱుగుదురు.

_____ మనం జీవిత యౌదార్యములను సంచితం గావించుకోవాలి. (కూడబెట్టుకోవాలి). అయినా మరణానికి వెఱువగూడదు, అది ఆనంద సందేశమే.

_____ మరణానంతర జీవితం గురించి తెలుసుకోవడం మనకెంతో ముఖ్యం.

2. ఈ విభాగాలలో అధ్యయనం జేసిన దానిని మదినిదాల్చి, జీవితం, మరణం దేహం మరియు ఆత్మల గుఱించి ఒక పేరాగ్రాఫ్ వ్రాయండి.

______________________________________________

______________________________________________

## 9వ విభాగము

అబ్దుల్-బహా ఇలా వివరిస్తాడు:

**"మానవుడు తన జీవనారంభము గర్భస్థలోకమం దుండెను, అక్కడ అతడు ఈ లోకములో ఎదుగుటకు శక్తి యోగ్యతలను వృద్ధి చేసుకొన్నాడు. ఈ ప్రపంచములో అవసరమయ్యే సామర్థ్యాల నాత డాలోకములో గైకొన్నాడు. ఈ ప్రపంచములో అతనికి కళ్ళు అవసరమైనవి; వాటిని ఆలోకములో పొందా దతడు. ఈ ప్రపంచములో తన కవసరమైన శక్తులన్నింటిని అతడు గర్భస్థ లోకములో పొందాడు. ఆలోకములోనే ఈ ప్రపంచానికి సంసిద్ధుడై ఈ ప్రపంచములోకి ప్రవేశింపగానే, తన కవసరమయ్యే శక్తులున్నాయని గ్రహించాడు మరియు ఈ జీవితానికి వలయు అవయవాలు /శరీరభాగాలు ఆ ప్రపంచములోనే పొందాడు. దా న్ననుస రించియే ఈ ప్రపంచములోనూ అతడు ఊర్ధ్వ ప్రపంచమునకు సంసిద్ధుడుగావలె. దివ్య సామ్రాజ్యములో అవసరమగు వాటిని అత డిక్కడే పొంది సిద్ధము జేసుకోవలె. ఈ ప్రపంచాని కవసరమగు వాటిని గర్భాశయ లోకములో ఆర్జించుకొనినట్లే దివ్యలోకములో అతని కవసరమగు శక్తులు (చెప్పాలంటే) స్వర్గసంబంధ శక్తులను ఈ ప్రపంచములోనే ఆర్జించు కోవాలి."[14]**

1. ఇక్కడున్న వ్యాఖ్యలు నిజమో కాదో నిర్ణయించండి:

_____ ఈ ప్రపంచానికి అవసరమైన శక్తులూ, సామర్థ్యాలూ మాతృగర్భమనే ప్రపంచంలో మనకు అనుగ్రహించబడ్డాయి.

_____ అనంతర ప్రపంచ జీవనము కొఱకు సిద్ధం గావలసిన అవసరం లేదు.

_____ దివ్యసామ్రాజ్యలోకంలో మనకవసరమయ్యేవాటిని ఇక్కడే సంపాదించుకోవాలి

_____ ఈ జీవిత పరమార్థం తదుపరి జీవితానికి అవసరమైన శక్తులను సంపాదించుకోవడమే.

_____ మనిషి మరణించి భగవంతుని దివ్యసామ్రాజ్యానికి వెళ్ళిపోవడంతో నిజమైన జీవితం మొదలౌతుంది.

_____ నిజమైన జీవితం ఈలోకంలో ఆరంభమై భౌతిక మరణానంతరమూ కొనసాగుతుంది.

2. గర్భస్థ లోకములో మానవుడు పొందే సామర్థ్యాలు కొన్ని ఏవి?

_______________________________________________

_______________________________________________

3. మరణాంతర జీవితం కొఱకు ఇక్కడ పొందవలసిన కొన్ని యోగ్యతలేవి?

_______________________________________________

_______________________________________________

## 10వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

> **''ఈ దివ్యయుగమున మానవుని కర్తవ్యమెల్లయు, తన నిమిత్తము భగవంతు డభివర్షించిన కారుణ్యాఝరియందున తన భాగము నొందుటయే. కావున, ఎవ్వరునూ తమ కందిన భాండ విస్తృతినో, దాని యల్పతనో గణియింపకుందురు గాక. కొందరికి దొరికిన భాగ మొక మనుజుని కరతలమునం దిముడవచ్చును, మరికొందరికి లభియించిన భాగ మొక చిరుపాత్రను పూరింప వచ్చును; ఇక మిగిలినవారి దొక బృహత్పాత్రపరిమాణము కలదియునై యుండవచ్చును.''.**[15]

1. పై ఉల్లేఖనం నేపథ్యంలో, ఈ ప్రశ్నలకు జవాబులను ఇవ్వండి:

అ. ఈ యుగములో ప్రతివ్యక్తి కర్తవ్యమేమి? _______________________________

_______________________________________________

ఆ. భగవంతుని నుండి మీరు అందుకొన్న ఆశీస్సులు కొన్నింటిని పేర్కొనండి.

_______________________________________________

_______________________________________________

ఇ. పై ఉల్లేఖనములో 'భాండము' దేనిని సూచిస్తుంది? ______________________________

______________________________

ఈ. మన కనుగ్రహింపబడిన 'భాండవిస్తృతినో, దాని యల్పతనో' మనం ఎందుకు పరిగణింప కూడదు? ______________________________

______________________________

______________________________

______________________________

ఉ. భగవదనుగ్రహప్రాప్తిని మన కందనీయక నిరోధించు వాటిలో కొన్ని ఏవి? ______________________________

______________________________

______________________________

______________________________

2. దిగువ వాటిలో ఏది సత్యము?

____ మన శక్తుల/యోగ్యతల 'విస్తృతి, లేదా అల్పత్వం'

____ భగవత్సేవజేయుటకు మన బలహీనతలను మరిచి అయన యందు పరిపూర్ణ విశ్వాసముంచాలి.

____ భగవంతుడు మనకు ప్రసాదించిన యోగ్యతలను మన మీ ప్రపంచమునందే వృద్ధి చేసుకోక పోయినచో అనంతర ప్రపంచమునకు చేరినపుడు మన ఆత్మలు బలహీనమవుతాయి.

## 11వ విభాగము

బహాఉల్లా ఇలా వచిస్తున్నాడు:

**''ఆత్మ స్వభావమును గురించి న న్నడిగినావు. సత్యముగా, ఆత్మ భగవత్సంకేతమనియూ, మహామేధావు లైనను గ్రహియింపగలేని యథార్థతాన్విత దివ్యమణియనియూ, తన్మర్మమును వెల్లడింపగలనని యెంతటి సునిశితమేధ యేని, ఎన్నటికినీ ఆశింపజాలదనియూ నిక్కముగా దెలియుము. సృజితవస్తు సమస్తమునను, తన సృష్టికర్త మహోన్నతిని వెల్లడించువానియందున మొదటిది యది; ఆయన వైభవమును గుఱుతెఱిగి, ఆయన సత్యమునకు నిబద్ధయై, ఆయన యెదుట ఆరాధనాపూర్వకముగా తొలుత ప్రణమిల్లునదది.''**[16]

1. దిగువ నీయబడిన ఖాళీలను పూరింపుడు:

అ. ఆత్మ భగవంతుడి ______________________________

ఆ. ఆత్మ మహామేధావు లయినను గ్రహింపగలేని ______________________________

______________________________________________

ఇ. ఆత్మ తన ____________________ ____________________

వెల్లడించువాని ____________________ యందు ____________________

ఈ. ఆత్మ తొలుత ఆయన ____________________గుర్తెరుగును.

ఉ. ఆత్మ దేవుని ____________________కట్టు పడుతుంది.

ఊ. __________ఆయన యెదుల ______________ ______________ఆత్మయే.

2. దిగువ వానిలో ఏది సత్యము.

____ ''వెల్లడించడ'' మంటే కనుగొనడం.

____ సృష్టింపబడిన వాటన్నింటిలోనూ మొదటగా భగవంతుణ్ణి గుర్తించేది మేధ.

____ ''సునిశిత'' అంటే పదునైన అని అర్థం.

____ ఆత్మ యొక్క మర్మాన్ని ఒక విజ్ఞాని తెలుసుకుంటాడు.

____ సునిశిత మేధ కల్గిన తత్వవేత్తలు మాత్రమే భగవంతుని వైశిష్ట్యాన్ని వెల్లడింపగలరు.

____ దానిని మనమెన్నటికి అర్థము జేసుకోలేము కాబట్టి ఆత్మ గుఱించి యోచించడం అనవసరం.

## 12వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

**''తన బృహత్పక్షముల పూర్ణబలముతో, ఆహ్లాదాన్విత విశ్వాసపరిపూర్ణతతో, సువిశాల స్వర్గమున విహరింపుచు, క్షుథను తీర్చుకొనుటకై, దిగువన భువియందలి పంకజలమును చూచి, లాలసకొలది దిగివచ్చి, అటుపై తత్సంబంధితవాంఛాజాలమున చిక్కువడుటం జేసి, తాను బయల్వెడలియున్న యా దివ్యలోకములకు, తన యానమునకై పునరుపక్రమించుట కశక్తనని గ్రహియించిన విహంగసదృశులు మీరు. అంత దనుక స్వర్గనివాసినియైన, ఆ విహంగ మిపుడు పక్షముల కళంకభారమును విదళించుకొన శక్తివిహీనయై, ధూళియం దావాసము నేర్పరచుకొనక తప్పలేదు. కావున, ఓ నా సేవకులారా మీ రెక్కలను మౌఢ్యముతో, నిష్ఫలవాంఛా పంకముతో మలినము గావించి, ఈర్ష్యాద్వేషముల ధూళితో కళంకితముల నొనరింపవలదు; తద్వారా, మీకు నా దివ్యజ్ఞానపు టాకసమున విహరించుట కవరోధ ముండదు.''[17]**

1. దిగువ నీయబడిన వాక్యములను పూర్తి జేయుడు.

అ. ఈ ఉల్లేఖనంలో బహాఉల్లా ప్రస్తావిస్తున్న పక్షి , మానవుని ____________________

ఆ. పక్షి _________________ వాసి.

ఇ. పక్షి రెక్కలు పంకిలమైతే ___________ అవాసస్థలి నాశింపవలసి వచ్చును.

2. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానము లివ్వండి:

అ. ఆత్మ యొక్క ''రెక్కలు'' ఎలా ''పంకిల'' మౌతాయి? ________________________

______________________________________________________________

______________________________________________________________

ఆ. ఆత్మ రెక్కలపై మోపబడే ''భువియందలి పంకజలము'' వంటి భారాలను కొన్నింటిని వివరించండి. ________________________________________________

______________________________________________________________

______________________________________________________________

ఇ. దివ్య జ్ఞానాకాశమున విహరింపకుండ మనలను నిరోధించు విషయములలో కొన్ని ఏవి?

______________________________________________________________

______________________________________________________________

______________________________________________________________

ఈ. ఆత్మ తన దివ్యనివాసాన్ని ఈ ప్రాపంచిక మట్టితో ఎందుకు మార్పిడి చేసుకుంటుంది?

______________________________________________________________

______________________________________________________________

______________________________________________________________

3. దిగువ వ్యాఖ్యలు సత్యమో కాదో నిర్ణయింపుడు:

_____ ఐహిక బంధాలు మన ఆధ్యాత్మిక పురోగతిని నిరోధిస్తాయి.

_____ మన దౌష్ట్యము, శుష్కోహలు దివ్యజ్ఞానాకాశములో విహరింపనీయక మనలను నిలువరిస్తాయి.

_____ ఈర్ష్య అసహ్యతలు మానవ సహజ సంకేతాలు. అవి ఆత్మకు భారము కాజాలవు.

_____ ప్రాపంచిక విషయాలను ఎడబాసి అపార స్వర్గతలమున విహరించుటను, నిరోధించే అడ్డంకులను తొలగింప వచ్చును.

_____ ఆత్మకు ఆవాసము ఈ లోకములో వున్నది.

## 13వ విభాగము

బహాఉల్లా ఇలా అంటున్నాడు:

**"ఆయన - ప్రపంచమునూ, అందు జీవించు, చరియించు సమస్తమునూ సృజియించినందున, తన నరసి, తనను ప్రేమింపగల యపూర్వవిశిష్టతను, సామర్థ్యమును—సకలసృష్టికిని స్ఫూర్తిజనకముగ, సర్వప్రధానలక్ష్యముగ గణియించి తీరవలసిన సామర్థ్యమును—తన యప్రతిహత, సార్వభౌమేచ్ఛా ప్రత్యక్ష ప్రయోగమూలకముగ మానవున కనుగ్రహింప నెంచి నాడు.... ఆయన ప్రతి సృజితాంశపు టంతర్గత వాస్తవికతపైనను తన నామధేయములయం దొకదాని తేజమును ప్రసరింపచేసి, దానిని తన లక్షణములయం దొకదాని వైభవగ్రాహక మొనరించినాడు. కాగా, ఆయన తన సమస్తనామముల, లక్షణముల శోభను మానవుని యధివాస్తవికతపై ప్రసరింపజేసి, దానిని సాక్షాత్తూ తనకే దర్పణ మొన రించినాడు. మానవుడు మాత్రమే, సృజితాంశసమస్తమునుండి యంతటి మహోపకృతికీ, శాశ్వతానుగ్రహమునకూ పాత్రత నొందినాడు."[18]**

1. ఖాళీలను పూరింపుడు.

అ. ____________తనను ______________ అపూర్వ విశిష్టతను, సామర్థ్యమును మానవునికి అనుగ్రహింపనెంచినాడు.

ఆ. సృజితమగు ప్రతి అంశపుటంతర్గత ____________పైననూ తన నామములయం దొకదాని ________ప్రసరింపజేసి, దానిని తన______________ దాని____________________ మొనరించినాడు.

ఇ. తన ________ మానవుని అధివాస్తవికతపై ప్రసరిల్లజేసి దానిని ____________ దర్పణ ________ మొనరించినాడు.

2. ఇపుడు దిగువ ప్రశ్నలకు సమాధానమివ్వండి.

అ. భగవంతుని లక్షణములను కొన్నింటిని ప్రస్తావింపగలరా? __________________________

______________________________________________________________

______________________________________________________________

ఆ. మానవాత్మ ప్రతిఫలింపగల భగవంతుని లక్షణములలో కొన్ని ఏవి?__________________

______________________________________________________________

______________________________________________________________

ఇ. ఈ లక్షణాలను ఎలా ప్రదర్శించవచ్చు? ____________________

____________________

ఈ. ఏ విశిష్టానుగ్రహమునకై మానవుడు ప్రత్యేకితుడైనాడు? ____________________

____________________

____________________

3. వీటిలో ఏవి సత్యము:

_____ సృష్టేతరము నుండి మానవుడు విశిష్టుడు కాడు.

_____ భగవంతుణ్ణి యెఱిగి ఆయనను ప్రేమించే యోగ్యతా ఉత్పాదక ఒరవడియే ఈ సృష్టియందు దాగియున్న ప్రాథమిక ఉద్దేశ్యము.

_____ భగవంతుని లక్షణాలలో నొకదాని గ్రహీతగావడమే సృష్టింపబడిన ప్రతి వస్తువు యొక్క వాస్తవికత్వము.

_____ మానవాత్మ భగవంతుని లక్షణము లన్నింటిని ప్రతిఫలిస్తుంది.

## 14వ విభాగము

బహాఉల్లా మనకు ఇలా చెబుతున్నాడు:

**''అయినను, దివ్యానుగ్రహభానుడూ, దివ్యలోకపథనిర్దేశనమూలమూ మానవుని వాస్తవికత కనుగ్రహించిన యీ శక్తులు - కొవ్వొత్తియందున జ్వాల నిక్షిప్తమై యున్నటుల, దివ్వెయందున కాంతిపుంజములు సహజముగనెలకొని యున్నటుల - ఆతడియం దంతర్లీనములై యున్నవి. దర్పణము నాచ్ఛాదించు ధూళి చేతను, మకిలి వలనను సూర్యప్రభ మఱుగునవడిన యటుల, ప్రాపంచికవాంఛలచే యీ శక్తులశోభమనకబార్పబడవచ్చును. కొవ్వొత్తియైనను, దివ్వె యైనను, తమ నిస్సహాయప్రయత్నములచే జ్వలితములూ కాజాలవు, దర్పణము నకు తనమకిలిని తనకుతానై వదిలించుకొనుట యెన్నటికినీ సాధ్యమూ కాదు. అగ్ని ప్రజ్వలితము కానిదే దివ్వె యెన్నటికీ వెలుగ నేరదని, తన ముఖోపరితలము నుండి మకిలి తొలగింపు కానంతవరకు, అద్దము సూర్యబింబ ప్రదర్శనమునైనను, తద్విభవ ప్రతిఫలనమునైనను గావింపజాల దనునది స్పష్టము, నిక్కము.''**[19]

1. ''అంతర్లీనములై''అనే మాటకు అర్థమేమిటి? ____________________

____________________

2. మానవుడి ఆత్మలో అంతర్లీనములై ఉన్న కొన్ని సామర్థ్యాలేమిటి? ____________________

____________________

____________________

3. దివ్వె(దీపం) కు ఉండే సామర్థ్యమేమిటి? ______________________

4. దర్పణానికి ఉండే సామర్థ్యమేమిటి?______________________

5. వెలుతురు నివ్వడానికి దీపికను మీరేం చేయాలి?______________________

______________________

6. కాంతిని ప్రతిఫలింపచేయడానికి దర్పణాన్ని మీరేం చేయాలి?______________________

______________________

7. దివ్వె ఐనా, దర్పణమైనా తమ సామర్థ్యాలను తమంత తాముగా ప్రదర్శించగలవా?___________

8. ఈ రెండు ఉదాహరణలనూ మానవుని ఆత్మ పరిస్థితికి ఎలా అనువర్తించగలం? ___________

______________________

______________________

______________________

9. మానవాత్మ తన సామర్థ్యమును ప్రదర్శించేలా చేసేది ఎవరు? ______________________

______________________

## 15వ విభాగము

బహాఉల్లా ఇలా అంటున్నాడు:

> "ప్రాచీనాస్తిత్వ జ్ఞానద్వారము మనుష్యదృష్టికి యింత వరకూ మూయబడియే యున్నది, ఎన్నటికినీ మూయబడియేయుండును. ఏ మానవమేధయూ, ఆయన పవిత్రాస్థానప్రవేశము నొందజాలదు. అయిననూ, ఆయన తన కారుణ్యచిహ్నముగా, తన వాత్సల్యప్రతీకగా, మానవులకు తన దివ్యపథనిర్దేశక దినకరులను, తన దివ్యైక్యతాచిహ్నములను ప్రత్యక్షీకరించి, తత్పవిత్ర మూర్తుల పరిజ్ఞానము తన స్వీయజ్ఞానసదృశమై యుండవలెనని నిర్దేశించినాడు. వారిని గుఱుతించు నాతడు భగవంతుని గుఱుతించినాడు. వారి పిలుపు నాలించు నాతడు, భగవద్వాణి నాలకించినాడు, వారి దివ్యావిష్కరణ సత్యమునకు సాక్ష్యమును వహియించు నాతడు, సాక్షాత్తూ భగవంతుని సత్యమునకు సాక్షీభూతుడు. వారియెడ విముఖతను వహియించు నాతడు, భగవంతునికి విముఖుడు; ఇక వారియందున విశ్వాసము నుంచనివాడు, భగవంతుని యందుననూ విశ్వాసమునుంచలేదు. వారియందలి ప్రతియొక్కరును, ఊర్ధ్వలోకములతో యీ ప్రపంచము ననుసంధానించు భగవంతుని దివ్యపథమే, భూలోక, స్వర్లోక సామ్రాజ్యవాసుల యందలి ప్రతియొక్కరికిని, ఆయన దివ్యసత్యధ్వజమే. వారు మానవులయందున, భగవంతుని దివ్యావతారములు; ఆయన దివ్యసత్య ప్రతీకలు; ఆయన యశోచిహ్నములు."[20]

1. పై ఉల్లేఖనాన్ని మనస్సులో ఉంచుకుని క్రింది ప్రశ్నలకు జవాబులను ఇవ్వండి

అ. భగవంతుడిని నేరుగా తెలుసుకోవడం మనకు సాధ్యమేనా? ____________________

ఆ. మరి భగవంతుడిని మనమెలా తెలుసుకోగలం? ____________________

____________________

ఇ. దివ్యపథనిర్దేశక దినకరు లు కొందరి పేర్లను చెప్పగలరా? ____________________

____________________

ఈ. భగవంతుని దివ్యావతారాల పిలుపును ఆలించినవారు ఎవరి వాణిని ఆలించినట్లు? ________

____________________

ఉ. భగవంతుని దివ్యావతారాల పిలుపును అలక్ష్యం చేసినప్పుడు, మనం ఎవరికి విముఖులమైనట్లు?

____________________

2. క్రింది ఖాళీలను పూర్తి చేయండి:

అ. ప్రాచీనాస్తిత్వ జ్ఞానద్వారము ____________________కి యింత వరకూ మూయబడియే యున్నది, ఎన్నటికినీ మూయబడియేయుండును.

ఆ. ఏ మానవమేధయూ, ____________________ ప్రవేశము నొందజాలదు.

ఇ. భగవంతుడు తన దివ్యావతారాలను, తన ____________________ గా, తన ____________________ గాపంపినాడు.

ఈ. భగవంతుని దివ్యావతారాల జ్ఞానం ____________________ జ్ఞానం వంటిదే.

ఉ. వారిని గుర్తించినవారు____________________

____________________

ఊ. వారి పిలుపును ఆలించినవారు____________________

____________________

ఋ. ఆ దివ్యులయందరి ప్రతి యొక్కరును ____________________

____________________

____________________ దివ్యపథమే.

3. దిగువ వాటిలో ఏవి సత్యము?

_____ కేవలం మన యత్నముల వలననే ఆధ్యాత్మికంగా యెదుగ గలము.

_____ భగవంతుడు మనకు మేధస్సు నిచ్చాడు, అది మన పురోగతికి సరిపోవును.

_____ భగవదవతారుని యెఱుగుటచేత మనం ఆధ్యాత్మికంగా పురోగతినొందుతాము. మరే ప్రయత్నము చేయవలసిరాదు.

_____ భగవదవతారుని యెఱుగుటచేతను, ఆయన బోధనలకు అనుగుణంగా జీవించుట చేతను మనం ఆధ్యాత్మికంగా పురోగతినొందుతాము.

_____ మనం భగవంతుణ్ణి నేరుగా తెలుసుకోగలము.

_____ మానవుడు సరిగ్గా భగవంతుని వలెనే కాగలడు.

_____ భగవంతుడు మానవుడి అవగాహనకు అతీతుడు.

_____ మనం భగవంతుని దివ్యావతారాల పిలుపును ఆలించినప్పుడు భగవద్వాణిని ఆలించినట్లే

## 16వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

**''మానవాళిని దివ్యసత్యపు ఋజుపథమునకు నిర్దేశించుటయను ఏకైకలక్ష్యనిమిత్తము భగవ త్ప్రవక్తలనూ, దివ్యవార్తాహరులనూ భువి కంపనైనది. తమ మృత్యుఘడియన పూర్ణ స్వచ్ఛతా పవిత్రతలతో, సంపూర్ణ పరిత్యాగముతో, మహోన్నతుని సింహాసనము నధిరోహింప గలుగు నటుల సమస్త మానవులకూ జ్ఞానమును గఱపుటయే వారి యావిష్కరణోద్దేశ్యముగ నుండి నది.''[21]**

ఇంకొక రచనాభాగంలో ఇలా అంటున్నాడాయ:

**''మానవు డొక మహారక్షరేఖ. అయినను, సముచిత విద్యాహైన్యత - ఆతడు స్వతస్సిద్ధముగ సముపార్జించుకొని యున్నదాని నాతనికి దూరము గావించినది. ఆతడు భగవంతుని ముఖతః వెలువడునట్టి వచన మొక్కదాని మూలమున సృష్టిలోని కాహ్వానితు డైనాడు ; ఇంకొక వచనముతో దివ్యమగు తన జ్ఞానమూలమును గ్రహియింప నిర్దేశితుడైనాడు ; వేరొకవాక్కుచే నాతని స్థానమును, లక్ష్యమును పరిరక్షితములైనవి. మహాస్తిత్వ మిట్లనుచున్నాడు: అమూల్య మణిమయసంపన్నమగు ఖనిగ మానవుని పరిగణింపుడు. కేవలము విద్యమాత్రమే - అది తన యైశ్వర్యములను వెల్లడించి, తన్మూలమున మానవాళి లబ్ధినొందునటు లొనరింపగలదు. భగవంతుని దివ్యాభీష్టస్వర్గము నుండి యను గ్రహీతములైన పవిత్రలేఖనము లావిష్కరించినదాని నేమానవుడైనను పర్యాలోచించె నేని, వాటి లక్ష్యము - మానవు లెల్లరును ఒకే యాత్మగ పరిగణింపబడ వలె ననియు, తద్వారా, ప్రతి మానసముపైనను '' సామ్రాజ్యము భగవంతుని,'' దను పదసహితముద్ర యంకిత మొనరింపబడుననియు, సమస్త మానవాళిని దైవానుగ్రహ, కారుణ్య, దాక్షిణ్యాతేజ మావరించు ననియు ఆతడు తక్షణమే గ్రహియింపగలడు.''[22]**

1. ఏ పరమార్థము కొఱకు భగవంతుని ప్రవక్తలు, సందేశ వాహకులు భువికంపబడ్డారు.

2. వారి ఆవిష్కరణమునందు దాగియున్న పరమార్థమేమిటి?

3. ''రక్ష రేఖ'' అనే మాటకు అర్థమేమిటి?

4. విద్యాహైన్యత మానవుడిపై చూపిన ప్రభావమే మిటి?

5. సముచితమైన విద్య ఏం చేస్తుంది?

6. మన విద్యామూలం ఏమిటి?

7. మన లక్ష్యం ఏమిటి

8. విద్య వెలువరింపచేసే మణులలో కొన్నింటిని పేర్కొనండి.

9. పవిత్ర లేఖనముల ధ్యానము చేసినచో మనం వెను వెంటనే గుర్తించునదేమి?

## 17వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రవచిస్తున్నాడు:

**''అదియును గాక, శరీరవియోగానంతరపు టాత్మస్థితిని గురించి నన్నడిగినావు. మనుష్యాత్మ భగవన్మార్గములయందున పయనించి యుండెనేని, అది నిస్సంశయముగా, తిరిగి పరమ ప్రియతముని వైభవమున యుత్తిష్ఠత నొందునని సత్యప్రమాణముగ నెఱుగుము. భగవంతుని**

**ధార్మికతపై యాన! ఏ లేఖినియును వెల్లడింపజాలని, ఏ జిహ్వాయును వర్ణింపజాలని యట్టి స్థాయి నది సాధించును. భగవంతుని దివ్యధర్మ విధేయుడై, ఆయన దివ్యపథమున యచంచలుడై స్థిరముగ నిలచిన యాతడు తన నిర్యాణానంతరము భగవత్సృజితలోకము లన్నియును తన మూలమున లబ్ధినొంద గల్గునంతటి శక్తిని సముపార్జించుకొనును.''[23]**

1. క్రింది వాక్యాలను పూర్తి చేయండి:

   అ. మనుష్యాత్మ భగవన్మార్గములయందున పయనించి యుండెనేని, అది నిస్సంశయముగ ___
   ______________________________
   ______________________________

   ఆ. ______________________________
   ______________________________ యట్టి స్థాయి నది సాధించును.

   ఇ. __________ ని __________ విధేయుడై, ఆయన __________ న యచంచలుడై __________ గ __________ యాతడు తన __________, __________ లోకము లన్నియును తన __________ న __________ నంతటి శక్తిని సముపార్జించుకొనును. .

## 18వ విభాగము

బహాఉల్లా మనకు ఇలా చెబుతున్నాడు:

**''తాను దేహమును యెడబాసిన ఘడియయందున, ప్రపంచజనుల నిష్ఫలభావములనుండి ప్రక్షాళితమైన యాత్మ ధన్యము. అట్టి యాత్మ తన సృష్టికర్త యిచ్ఛానుసారము జీవించి, చరియించి, సర్వోన్నత స్వర్గమున కేగును. స్వర్లోకదివ్యసేవికలును, మహాప్రాసాద వాసులును దానిని పరివేష్టింతురు; భగవంతుని దివ్యప్రవక్తలును, ఆయన యభిమానపాత్రులును తత్సాహచర్యము నపేక్షింతురు. వారితో, ఆ యాత్మ స్వేచ్ఛగా సంభాషించును, సమస్తలోకాధిపతియైన భగవంతుని పథమున తనను సుస్థిరముగ నిలిపినదానిని, వారల కది వర్ణించును.''[24]**

**''ఆతడు పాపిని క్షమియింపవలె, ఆతని యధోగతి నెన్నడును అసహ్యించు కొనరాదు, ఏలయన, తన స్వీయాంత మెటులుండునో యెవ్వడును యెఱుగడు. మృత్యుఘడియలో పాపి విశ్వాస తత్త్వమును గ్రహియించి, అమరజలమును పుక్కిట గ్రోలుచు, ఊర్ధ్వ లోక గణసముదాయము చెంతకు తన పయనము నారంభించుట యెన్ని సారులు జరిగియుండలేదు! మరి, భక్తిపరాయణు డగు విశ్వాసి, తన యాత్మారోహణ ఘడియయందున, అధోలోకాగ్నియం దణగునటుల మారిపోవుట యెంత తఱచుగ చోటుచేసుకొనియుండలేదు!''[25]**

1. శరీరం నుండి విడిపోయే సమయంలో మన ఆత్మ పరిస్థితి ఎలా ఉండాలి? ________________

________________________________________

2. నిష్ఫలభావాలు కొన్నింటిని పేర్కొనండి? ________________________________

________________________________________

________________________________________

________________________________________

3. నిష్ఫలభావాలనుండి ప్రక్షాళన చెందిన ఆత్మ ఏ పరిస్థితిలో జీవించి, ఎక్కడి వెళుతుంది? ____________

________________________________________

________________________________________

4. ఆటువంటి ఆత్మలకు సహవాసులై ఎవరుందురు? ____________________________

________________________________________

5. అటువంటి ఆత్మలు భగవంతుని దివ్యప్రవక్తలతోనూ, ఆయన అభిమానపాత్రులతోనూ సంభాషిస్తాయా?

________________________________________

________________________________________

6. మన ఐహిక జీవితం ఎప్పుడు, ఎలా ముగుస్తుందో మనకు ముందే తెలుసా? ________________

7. మనకై ఉద్దేశింపబడిన శాశ్వత జీవితం మనకు లభ్యం కావాలంటే, ఇప్పుడు మనమేం చేయగలం?

________________________________________

________________________________________

## 19వ విభాగము

అబ్దుల్-బహా ఇలా వివరిస్తున్నాడు:

**''ఈ మౌళిక దేహమును త్యజించిన పిదప మానవాత్మ శాశ్వతముగా జీవించును గాన సమస్త జీవులు, నిశ్శంశయముగా వృద్ధిచెందగల్గుటయే మరణించినవాని ఆత్మ పురోగతికి, క్షమార్హతకు దివ్యానుగ్రహ యౌదార్యదయాళుత్వముల ప్రాప్తికై ప్రార్థింపవలెను. అందుచేతనే బహాఉల్లా ప్రార్థనలలో పరలోకగతులైన వారికై క్షమాపణ శిక్షావిముక్తికై భగవంతుని వేడుకోవడ మైనది. అంతియే గాక ఈ ప్రపంచములో జనులకు దేవుని యవసరమున్నటులే పరలోకము లోనూ కూడా వారికి ఆయన యవసరముండును. జీవులెల్లపుడు అవసరములో నుందురు కాగా భగవంతుడు పరిపూర్ణముగా అగత్యరహితుడు, అది ఈ ప్రపంచములోనైనా, అగామి ప్రపంచములోనైనా.''[26]**

మరణించిన వారి ఆత్మల కొఱకు మనమేల ప్రార్థింపవలెను?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

## 20వ విభాగము

అబ్దుల్-బహా ఇలా వ్రాస్తున్నాడు:

**"మానవాత్మ ఈ క్షణిక ధూళి పంచయమును వీడి పైకెగిరి పరమాత్ముని లోకమున కారోహించి నపుడు, తెరలు తొలగిపోవును. వాస్తవాలు వెలుగులోకి వచ్చును. అంతకు మునుపు ఎఱుగని సకల సత్యములు స్పష్టమైన గూఢ మర్మములు బోధపడును."**

**"గర్భస్థ లోకములో జీవి ఎటుల కంటికి అంధుడో, చెవికి బదిరుడో జిహ్వకు మూగవాడో; ఎటుల సకలయవగాహనా విహతుడై యుండెనో యోచింపుడు. కాని ఆ చీకటి ప్రపంచము నుండి వెలువడి ఈ ప్రకాశమాన ప్రపంచములోకి వచ్చినతోడనే అతని కన్ను వీక్షించును చెవి ఆలకించెను నాలుక పలికెను అవ్విధముగనే అతడు ఈ మర్త్యలోకము నుండి అరోహించి దేవుని సామ్రాజ్యము చేరినతోడనే అతడు ఆత్మలో జన్మించును; అపుడు అతని అవగాహనా చక్షువు వివృతమగును, అతని ఆత్మ శ్రవస్సులాలకించును మరియు అంతకు మునుపు అతడెఱుగని సత్యములన్నియు తేటతెల్లమై స్పష్టమవును."**[27]

1. దిగువ ఖాళీలను పూరింపుడు.

అ. మానవాత్మ ఈలోకమును వీడినపుడు

- తెరలు ____________________
- వాస్తవాలు ____________________
- అంతకు మునుపెరుగని సత్యములన్నీ____________________
- గూఢమర్మములు ____________________

ఆ. గర్భస్థలోకములో మనం కంటికి ________________ చెవికి ________________ జిహ్వకు ________________

ఇ. ఈ ప్రపంచములో జన్మించినపుడు మన కన్ను ________________________ మన చెవి ________________, మన నాలుక ____________________________.

ఈ. అవ్విధముగనే మనము దేవుని సామ్రాజ్యములోకి చేరినపుడు మనం________________

ఉ. అపుడు మన ________________ చక్షువు వివృతమగును, మన ________________ శ్రవస్సులాలకించును మరియు అంతకు మునుపు మనమెఱుగని ____________లన్నియు ________________ స్పష్టమవును.

2. దిగువ వ్యాఖ్యలు సత్యమేనా, నిర్ణయింపుడు:

_____ మనం గర్భస్థలోకములో వున్నప్పుడు ఈ ప్రపంచము నెఱుగుదుము.
_____ మన మరణాంతర స్థితి ఈ జీవితములో నిగూఢ సత్యమే.
_____ మన మరణాంతరము పూర్తిగా క్రొత్తవగు క్షితిజములు తెఱచుకొనును.
_____ మన మరణాంతరం పునర్జన్మించుటకై ఈ లోకమునకు తిరిగి వత్తుము.

## 21వ విభాగము

బహాఉల్లా ఇలా అంటున్నాడు:

**''ఇప్పు డిక తమ శరీరముల నుండి విడివడిపోయిన తదుపరి, మానవాత్మలు ఒండొరులను గురించిన స్పృహతోనే యుండిపోవునా యను నీ ప్రశ్నమును గురించి. శోణమహానౌకలోని కేగి, అందున యుపస్థితులైన బహా జనుల యాత్మ లన్నియూ, ఒండొరులతో మమేకములై, సల్లాపములాడుకొనుచు, తమ జీవితాశయముల, తమ లక్ష్యముల, తమ యత్నముల పరముగ నొకే యాత్మవలె వర్తించును. అవి నిజమున కభిజ్ఞములు, సూక్ష్మదృక్కులు, జ్ఞానప్రసా దితములు. సర్వజ్ఞుడును, సకలవివేకియును నగు ఆయన, దీని నివ్విధముగ నిర్దేశించినాడు.**

**'' దైవనౌక నివాసులగు బహాజనుల యాత్మలన్నియూ, ఒండొరుల స్థితి గతులను లెస్సగ దెలి యును; సాన్నిహిత్యసాహార్దబంధములతో ననుబంధితము లగును. అయిననూ, అట్టి స్థితి వాటి విశ్వాసముపైనను, వాటి వర్తనలపైనను ఆధారితము కావలె. ఒకే స్థాయియును, ఒకే స్థానమును గల యాత్మలకు ఒండొరుల సామర్థ్యస్వభావములును, సాఫల్యతాయోగ్యతలును సంపూర్ణముగ తెలియును. కాని, నిమ్నస్థాయి యాత్మలు తమకన్నను సమున్నతస్థితినొందిన యాత్మల స్థానమునైనను, యోగ్యతలనైనను తగువిధముగ నవగత మొనరించు కొనుట కశక్తములు. నీ ప్రభునినుండి ప్రతియొక్కడును తన పాలునొందును. తన యాత్మ సర్వజన సార్వభౌముడును, మహాశక్తియుతుడును, నిత్యసహిష్ణువును, సకల కరుణాన్వితుడును నగు భగవంతుని సాన్నిధ్యము నొందునంత దనుక, ఆయన దెసకు తనవదనమును మరలించి, ఆయన**

ప్రేమయందున స్థైర్యముతో పయనించిన మనుజుడు ధన్యుడు.''[28]

1. ఈ లోకములో మనమెఱిగిన వారిని పరలోకములో గుర్తింపగలమా? ____________________

2. అనంతర లోకములో ఆత్మలు ఎంత సన్నిహితంగా వుంటాయి? ____________________

________________________________________

3. అనంతర లోకములో ఆత్మల మధ్య వైవిధ్యవిశిష్ట్యాలు దేనిపై ఆధారపడియుండును?

________________________________________

________________________________________

4. ఎవరేని భగవంతుని దయావిహీనులౌదురా? ____________________

## 22వ విభాగము

బహాఉల్లా మనకు ఇలా ఉపదేశిస్తున్నాడు:

**''ఓ నా సేవకులారా! దైవము యీ దినములయం దీయవనీతలమున మీ వాంఛావిరుద్ధములగు వానిని విధియించి, కల్పించిన పక్షమున చింతిల్లవలదు; ఏలయన, మహదానందకర, దివ్యాహ్లాదయుత దినములు నిక్కముగ మీకై యరు దెంచనున్నవి. పవిత్ర, ఆధ్యాత్మిక వైభవ ప్రపూరిత దివ్యలోకములు మీ కన్నులకు సాక్షాత్కృతము లగును. ఈ ప్రపంచమునను, తదనంతరమునను తత్ప్రయోజన లబ్ధికి పాత్రులగుటను, తదాహ్లాదముల యందున పాలొం దుటను, తన్నిత్యానుగ్రహమున భాగము నొందుటను - మీ కాయన నిర్దేశింపనైనది. వాటి యందలి ప్రతిదానినీ మీ రొందుదురు.''[29]**

1. ఇక్కడున్న వ్యాఖ్యలలో ఏవి నిజమో నిర్ణయించండి:

____ పరిస్థితులు మనం ఆశించిన విధంగా లేనప్పుడు మనం దుఃఖభరితులం కావాలి.
____ మంచైనా, చెడైనా అంతా దైవనిర్దేశితమే.
____ మహదానందకర దినాలు మనకై వేచి ఉన్నాయి.
____ పవిత్ర, ఆధ్యాత్మిక వైభవప్రపూరిత దివ్యలోకములను మనం తప్పక చూడగలము.
____ పవిత్ర, ఆధ్యాత్మిక వైభవప్రపూరిత దివ్యలోకముల ప్రయోజనాలను ఈ జీవితములోనూ అనంతర జీవితములోనూ పాలొందుట మన లక్ష్యము.

2. మన ఇచ్ఛావిరుద్ధములైన పరిస్థితులు తారసిల్లినపుడు మనమెందుకు దుఃఖభరితులం కాకూడదు? ____

________________________________________

3. ఈ ఉల్లేఖనంలో బహాఉల్లా మనకు చేస్తున్న వాగ్దానమేమిటి? ______________________________

______________________________

## 23వ విభాగము

ఈ భాగములో మీరు మానవ జీవిత పరమార్థముపైన పర్యాలోచనజేసినారు. మీరు చాలావరకు ఆత్మ స్వభావము గురించి ఈ ప్రపంచములో జీవితోద్దేశ్యము ఆధ్యాత్మిక లక్షణములను వృద్ధి జేసుకోవలసిన ఆవశ్యకత మరియు మన కొసగిన అనంత జీవనము, మహిమాన్విత వాగ్దానము సంతనము నింపినది. పుస్తకములోని రెండవ భాగము మన స్వీయ ఆధ్యాత్మిక, సూక్ష్మబుద్ధి వికాస యత్నము మరియు సమాజ పరివర్తనకు పాటుపడుట యను ద్వివిధ సంకల్పమును చర్చించాము. ఆత్మ పురోగతికి సంబంధించి మీరు పొందిన పరిజ్ఞానము దృష్ట్యా, రెండు సంకల్పములను సాదించవలసిన ప్రాధాన్యతను యోచించుటకు ఆ విషయమునకు తిరోగమించే యవకాశముం దిచట. ఈ విషయములపై బృందములో చర్చించడంతో మీ యోచనల వలన లాభదాయకంగా నుండవచ్చును.

1. *ఆధ్యాత్మిక లక్షణములను పెంపొందించడం.*
2. *భగవంతుని శాసనములకు విధేయత జూపడం.*
3. *మానవజాతి సంక్షేమానికి పాటుపడడం.*
4. *సేవా పథంలో పురోగమించడం.*

## ప్రస్తావిత గ్రంథాలు


1. From a talk given on 10 November 1911, published in *Paris Talks: Addresses Given by 'Abdu'l-Bahá' in 1911* (Wilmette: Bahá'í Publishing Trust, 2006, 2016 printing) no.29.12-13, p. 109.

2. From a letter dated 1 April 1946 written on behalf of Shoghi Effendi, published in *Lights of Guidance: A Bahá'í Reference File* (New Delhi: Bahá'í Publishing Trust, 1988, 2010 printing), no. 1820, p. 537.

3. From a letter dated 28 July 2016 written on behalf of the Universal House of Justice.

4. 'Abdu'l-Bahá', in *Some Answered Questions* (Wilmette: Bahá'í Publishing, 2016 printing) no.66.3, pp.352-53.

5. 'Abdu'l-Bahá', in *Some Answered Questions,* no.38.5, p. 220.

6. From a talk given by 'Abdu'l-Bahá' on 9 November 1911, published in *Paris Talks,* no.28.16. p. 104.

7. From a letter dated 31 December 1937 written on behalf of Shoghi Effendi, published in *Lights of Guidance,* no. 680, p. 204.

8. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2020, 82, [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh* (Wilmette: Bahá'í Publishing Trust, 1983, 2017 printing), LXXXII, par. 8, p. 183.]

9. 'Abdu'l-Bahá', in *Some Answered Questions,* no.61.1-2, p. 334.

10. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #80 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXX, par. 2, p. 174.]

11. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #81 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXI, par. 1, p. 176.]

12. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #165 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CLXV, par. 1-3, pp. 391-92.]

13. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2018, అరబ్బీ # 32 [Bahá'u'lláh, *The Hidden Words* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2012 printing), Arabic no. 32, p. 11]

14. From a talk given on 6 July 1912, published in *The Promulgation of Universal Peace: Talks Delivered by 'Abdu'l-Bahá' during His Visit to the United States and Canada in 1912* (Wilmette: Bahá'í Publishing Trust, 2012) pp. 315-16. (authorized translation)

15. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #5 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, V, par. 4, p. 8].

16. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #82 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXII, par. 1, pp. 179-80].

17. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #153 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CLIII, par. 6, pp. 370-71].

18. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #27 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, XXVII, par. 2, pp. 72-73].

19. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #27 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, XXVII, par. 3, p. 73].

20. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #21 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, XXI, par. 1, pp. 54-55].

21. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #81 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXI, par. 1, p. 177].

22. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #122 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXII, par. 1, pp. 293-94].

23. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #82 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXII, par. 7, p. 182].

24. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #81 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXI, par. 1, pp. 176-177].

25. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #125 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXV, par. 3, pp. 300-1].

26. 'Abdu'l-Bahá', in *Some Answered Questions,* no.62.3, pp. 340-41.

27. *Selections from the Writings of 'Abdu'l-Bahá* (Wilmette: Bahá'í Publishing, 2015 printing), no. 149.3-4, pp. 246-47.

28. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #86 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXVI, par. 1-2, pp. 192-93].

29. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #153 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CLIII, par. 9, p. 375].